18 సూర్య
www.suryaa.com
వ వసంతంలోకి ...
రంగారెడ్డి-వికారాబాద్-మేడ్చల్
శుక్రవారం 13 సెప్టెంబర్ 2024
పేజీలు : 9

# కలెక్టరేట్ ఎదుట సి.పి.ఐ ధర్నా

● వరద ముంపును జాతీయ విపత్తుగా ప్రకటించాలి ● రూ.10 వేల కోట్లను కేంద్ర ప్రభుత్వం తక్షణమే ప్రకటించాలి ● సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి ఎన్ బాల మల్లేష్

8 లో



# గణేష్ నిమజ్జనం ఏర్పాట్లను పరిశీలించిన సబితా ఇంద్రారెడ్డి



బాలాపూర్ మేజర్ న్యూస్( సెప్టెంబర్ 12): మీర్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ మంత్రాల చెరువు దగ్గర గణేష్ నిమజ్జనం ఏర్పాట్లను మాజీ మంత్రి మహేశ్వరం నియోజకవర్గం శాసనసభ్యురాలు సబితా ఇంద్రారెడ్డి పరిశీలించారు. ఈ సందర్భంగా సబితా రెడ్డి మాట్లాడుతూ.... గణేష్ విగ్రహాల నిమజ్జనంలో ఎలాంటి అపశ్రుతులు అవాంతరాలు ప్రమాదాలు తలెత్తకుండా నిమజ్జన కార్యక్రమం ప్రశాంతంగా జరగాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. విగ్రహాల నిమజ్జనం సమయంలో తీసుకోవలసిన భద్రత చర్యల గురించి నిమజ్జనానికి విచ్చేసిన భక్తులకు వివరించారు. ఈ కార్యక్రమంలో మీర్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ అధ్యక్షుడు అర్కల కామేష్ రెడ్డి, బడంగ్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ అధ్యక్షులు రామిడి రామ్ రెడ్డి, గౌరవ కార్పొరేటర్లు మహిళా నాయకురాలు కార్యకర్తలు పాల్గొన్నారు.

ప్రపంచంలో అతిపెద్ద పార్టీగా..

# భారతీయ జనతా పార్టీ

## జిల్లా కోర్టులో సభ్యత్వం నమోదు కార్యక్రమం విజయవంతం



యాచారం మేజర్ న్యూస్ (సెప్టెంబర్ 12): భారతీయ జనతా పార్టీ పార్టీ సిద్ధాంతం పునాదుల మీద ఏర్పడినటువంటి ప్రజలు ఆకర్షిస్తూ ప్రపంచంలో అతిపెద్ద పార్టీగా అవతరించింది. దేశం కోసం ధర్మం కోసం ఏకైక పార్టీగా నిలిచింది. గురువారం రంగారెడ్డి జిల్లా కోర్టు సమీపంలో భువనగిరి పార్లమెంటు లీగల్ సెల్ కన్వీనర్ జరుపుల విజయ్ నాయక్ ఆధ్వర్యంలో సభ్యత్వం నమోదు కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సభ్యత్వ నమోదు కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మాజీ కేంద్ర మంత్రి రామచంద్ర శేఖర్, ఎంపీలు ఈటల రాజేందర్, కొండ విశ్వేశ్వర్ రెడ్డి, మాజీ ఎమ్మెల్సీ రామచంద్రారావు, హాజరయ్యారు. లాయర్లు పెద్ద ఎత్తున సభ్యత్వ నమోదు కార్యక్రమంలో పాల్గొని పార్టీలో చేరారు. దేశాన్ని కాపాడే బాధ్యత మోడీ పైన ఉందని అన్నారు. అందుకే పార్టీ సిద్ధాంతాలు నచ్చి పార్టీలు చేరుతున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో లాయర్లు జి రామారావు, పీఠం ప్రదీప్ కుమార్, నరేష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.



# మెడికల్ కళాశాలకు అనుమతులు రావడం హర్షణీయం

- అప్పటి పోరాటానికి ఇప్పుడు విజయం...
- మాజీ విద్యా శాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి పోరాట ఫలితమే..
- మహేశ్వరంనియోజకవర్గంలో మెడికల్ కాలేజీ
- బడంగ్పేట్ కార్పొరేటర్ బోయపల్లి దీపికా శేఖర్ రెడ్డి

బాలాపూర్, మేజర్ న్యూస్( సెప్టెంబర్ 12): గత తెలంగాణ రాష్ట్ర సమితి ప్రభుత్వంలో చేసిన పోరాటం ఇప్పుడు విజయవంతం అయిందని రాష్ట్రానికి నాలుగు మెడికల్ కాలేజీలు సాధించడంలో భాగంగా మహేశ్వరం నియోజకవర్గానికి మెడికల్ కాలేజీ మంజూరు చేయడం వెనుక రాష్ట్ర మాజీ విద్యాశాఖ మంత్రి,స్థానిక శాసన సభ్యురాలు సబితా ఇంద్రారెడ్డి పాత్రను మనం తీసివేయలేమని బడంగ్పేట్ కార్పొరేషన్ 5వ డివిజన్ కార్పొరేటర్ బోయపల్లి దీపికా శేఖర్ రెడ్డి హర్షం వ్యక్తం చేశారు. నాటి బి ఆర్ ఎస్ ప్రభుత్వంలో మంజూరైన మెడికల్ కాలేజీకి అనుమతులు రావడం కార్పొరేటర్ బోయపల్లి దీపికా శేఖర్ రెడ్డి మనస్ఫూర్తిగా స్వాగతించారు. ఈ సందర్భంగా బోయపల్లి దీపిక గురువారం పత్రిక ప్రకటనలో తెలుపుతూ .... యాదాద్రి, మెదక్, మహేశ్వరం, కుత్బుల్లాపూర్ లలో మెడికల్ కాలేజీలకు కేంద్ర ఆరోగ్య శాఖ గ్రీన్ సిగ్నల్ ఇవ్వడం వెనుక గత ప్రభుత్వంలో మంత్రి సబితా ఇంద్రారెడ్డి పాత్ర ఎంతో ఉందని అన్నారు. ఒక్కొక్క కాలేజీకి 50 ఎంబీబీఎస్ సీట్ల చొప్పున మొత్తం 200 సీట్లు అందుబాటులోకి రానున్నాయని తెలిపారు. 400 పడకలతో 50 మంది మెడికల్ విద్యార్థులతో కందుకూరు ప్రాంతంలో మెడికల్ కాలేజీ మంజూరు కావడం నియోజకవర్గ ప్రజలు ఆనందం వ్యక్తం చేస్తున్నారని పేర్కొన్నారు. ఇప్పటికే ములుగు, నర్సంపేట, గద్వాల్ ,నారాయణపేట మెడికల్ కాలేజీలకు నేషనల్ మెడికల్ కమిషన్ అనుమతి ఇచ్చిన నేపథ్యంలో నూతనంగా రాష్ట్రానికి మరో నాలుగు మెడికల్ కాలేజీలు ఇవ్వడంలో, అందులో మహేశ్వరం మెడికల్ కళాశాలకు అనుమతులు పొందడం సంతోషంగా ఉందని ఆమె అన్నారు.



గతంలో సబితారెడ్డి పోరాటం చేసిన నేపథ్యంలోని ఈ కళాశాల రావడం అభినందనీయమని ఆమె ఆనందం వ్యక్తం చేశారు. అదేవిధంగా ఈ ప్రాంతంలో విద్యార్థులు వైద్య విద్యలో ప్రావీణ్యం సంపాదించడానికి ఇలాంటి మెడికల్ కళాశాలలు ఎంతో దోహదం చేస్తాయని అన్నారు. మహేశ్వరంలో కళాశాల మంజూరు చేయించడంలో సబితా ఇంద్రారెడ్డి పాత్రను మరువలేమని, భవిష్యత్తులో మరింత మంది మహేశ్వరం నియోజకవర్గం లోని యువతి యువకులు వైద్యరంగంలో విద్యను అభ్యసించడానికి మాజీ మంత్రి, శాసన సభ్యురాలు సబితారెడ్డికి భవిష్యత్తు తరం అంతా రుణపడి ఉంటుందని ఆశ భావం వ్యక్తం చేశారు. అనుమతులు ఇచ్చిన కళాశాలను ఏర్పాటు చేసి తరగతులు తరగతులు ప్రారంభమయ్యే విధంగా కృషి చేయాలని పేర్కొన్నారు. స్థానిక శాసన సభ్యురాలు సబితా ఇంద్రారెడ్డి తరఫున నియోజకవర్గం ప్రజలము కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు ధన్యవాదాలు తెలిపారు.

# నిబంధనలకు విరుద్ధంగా డీజేలు పెడితే కఠిన చర్యలు తీసుకుంటాం



షాబాద్ మేజర్ న్యూస్ ( సెప్టెంబర్ 12) :షాబాద్ మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్లో షాబాద్ సిఐ కాంతారెడ్డి గురువారం ఉదయం షాబాద్ మండల పరిధిలోని డీజే ఓనర్స్ మరియు ఆపరేటర్లు అందరితో కలిసి మీటింగ్ నిర్వహించారు. వినాయక నిమజ్జనం ఊరేగింపు సమయంలో డీజే పెట్టడానికి పర్మిషన్ లేదని, ఒకవేళ ఎవరైన నిబంధనలకు విరుద్ధంగా డీజే పెట్టినట్లైతే కేసు నమోదు చేసి చర్యలు తీసుకుంటామని సూచనలు ఇవ్వడం జరిగింది.

# బీసీలు అందరూ ఏకతాటిపైకి రావాలి



షాబాద్ మేజర్ న్యూస్ ( సెప్టెంబర్ 12) : షాబాద్ మండల కేంద్రంలో గల గౌడ సంఘం లో బీసీ ఐక్యవేదిక సమావేశం జరిగింది. ఈ సమావేశంలో వివిధ కుల సంఘాల నాయకులు పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో వివిధ నాయకులు మాట్లాడుతూ బీసీలు అందరూ ఏకమై భారీ బహిరంగ సభ నిర్వహించాలని తెలిపారు. చట్టసభల్లో రిజర్వేషన్లు కావాలని తెలిపారు.అన్ని గ్రామాలలో ఉన్న బీసీలు అందరూ కమిటీలు వేయాలని నిర్ణయించారు.ఈ కార్యక్రమంలో బిసి సేన రాష్ట్ర అధ్యక్షులు బర్క కృష్ణ,మాజీ జెడ్పిటిసి జడల రాజేందర్ గౌడ్,షాబాద్ మాజీ సర్పంచ్ తమ్మలి రవీందర్,ప్రజా చైతన్య సమితి రాష్ట్ర అధ్యక్షులు రాపోల్ నర్సింలు,గౌడ సంఘం మండల అధ్యక్షులు వెంకటేష్ గౌడ్,రజక సంఘం జిల్లా అధ్యక్షులు గడ్డం చంద్రయ్య,కుమ్మరి సంఘం నాయకులు దర్శన్,ముదిరాజ్ సంఘం మండల ప్రధాన కార్యదర్శి మాసయ్య,మాజీ మండల అధ్యక్షులు వెంకటయ్య,నాయి బ్రాహ్మణ సంఘం అధ్యక్షులు సత్యనారాయణ,మున్నూరు సంఘం నాయకులు చేవెళ్ల స్వామి,మల్లారెడ్డి గూడెం మాజీ సర్పంచ్ చెందిప జంగయ్య,కమ్మరి శీను,ఒగ్గు రాజు,రామకృష్ణ, నర్సింలు,ఇటలయ్య, గోపాల్, బిక్షపతి, గంధం గౌరీశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

# పాఠశాల యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలి

### -కలెక్టర్, డీఈవోకు ఫిర్యాదు చేసిన వర్కింగ్ జర్నలిస్టులు



చేవెళ్ల, మేజర్‌న్యూస్ (సెప్టెంబరు 12): నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరిస్తున్న పాఠశాల యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలని వర్కింగ్ జర్నలిస్టులు గురువారం రంగారెడ్డి జిల్లా కలెక్టర్ శశాంక, జిల్లా విద్యాధికారి సుశీందర్‌రావుకు వేరువేరుగా వినతి పత్రాలు అందజేశారు. ఈసందర్భంగా చేవెళ్ల వర్కింగ్ జర్నలిస్టు మద్దెల సురేందర్ మాట్లాడుతూ.... అక్రిడిటేషన్ ఉన్న జర్నలిస్టు పిల్లలకు ప్రైవేట్ పాఠశాలల్లో 50శాతం ఫీజు రాయితీపై 2024 జూలై 15వ తేదీన జిల్లా విద్యాధికారి సుశీందర్‌రావు ప్రొసిడింగ్‌ను విడుదల చేశారని తెలిపారు. ప్రొసిడింగ్ పత్రంతో పాటు అక్రెడిటేషన్(జర్నలిస్ట్ గుర్తింపు కార్డును జోడించి) తన కుమారుడు చదువుకున్న చేవెళ్లలోని వివేకానంద ఇంటర్నేషనల్ స్కూల్‌లో అందజేయగా పాఠశాల వైస్ ప్రిన్సిపాల్ వేణుకుమార్ దురుసుగా మాట్లాడరని ఆవేధన వ్యక్తం చేశారు. వ్యవస్థలో రూల్స్ మాట్లాడితే పనులు జరగవని,ఎవరు చక్కగా పనిచేస్తున్నారని, కలెక్టర్, సంబంధిత శాఖ మంత్రి ఎవరూ సక్రమంగా పనిచేయడం లేదని ప్రిన్సిపాల్ మాట్లాడడం ఎంతవరకు సమంజసమని అన్నారు. ఈవిషయమై సెల్‌ఫోన్‌లో రికార్డు చేసి కలెక్టర్, సంబంధిత అధికారులకు ఫిర్యాదు చేస్తాననగా దిక్కున్నచోట చేసుకో అని అవమానకరంగా మాట్లాడడం బాధకలిగించిందని ఆవేధన వ్యక్తం చేశారు. ఈవిషయమై పాఠశాల యాజమాన్యంపై కఠినంగా చర్యలు తీసుకోవాలని కోరామని, దీనికి కలెక్టర్, డీఈవో సానుకూలంగా స్పందించారని వారిపై చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారని తెలిపారు. కలెక్టర్, డీఈవోను కలిసిన వారిలో వర్కింగ్ జర్నలిస్టులు మద్దెల సురేందర్,ప్రవీణ్‌కుమార్, స్థానికుడు సాయి తదితరులు ఉన్నారు.

# బీజేఎంపీ వినాయకనగర్ కాలనీలో దీపోత్సవ వేడుకలు



గండిపేట్, మేజర్‌న్యూస్ (సెప్టెంబర్ 12) : బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పోరేషన్‌లో గంధంగూడ వినాయక నగర్ కాలనీలో అయోధ్య గణపతి మండపంలో కాలనీ మహిళలు అందరూ కలిసి దీపోత్సవ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. అలాగే వినాయకనగర్ కాలనీ మండపం వద్ద నిత్య అన్నప్రసాద కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని కాలనీ అధ్యక్షులు రాజశేఖర్‌రెడ్డి, వైస్ ప్రెసిడెంట్ బాలయ్యగౌడ్, బాలు నాయక్, లింగన్న, కృష్ణయ్య తదితరులు పాల్గొని వినాయక చవితి పండుగ ఘనంగా జరుపుకున్నారు.

# శంషాబాద్‌లో మున్సిపల్ అభివృద్ధి పనులకు శంకుస్థాపన





శంషాబాద్, మేజర్‌న్యూస్ (సెప్టెంబర్ 12) : శంషాబాద్ మున్సిల్ పరిధిలోని 24వ వార్డు న్యూ హుడాకాలనీలో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ వ్యవస్థ పనులకు శంషాబాద్ మున్సిపల్ చైర్పర్సన్ సుష్మమహేందర్‌రెడ్డి స్థానిక కౌన్సిలర్ కొనమొల భారతమ్మతో కలిసి పారండబించారు. ఈ కార్యక్రమంలో కోనమెల్ల శ్రీనివాస్, పరంధాములు, దర్శన్, బాల్రాజు, రమేష్ రాతోడ్, అంతయ్య, బాను చందర్, సుధాకర్ పాల్గొన్నారు.

# పేదల పట్ల దాతృత్వాన్ని ప్రదర్శిస్తున్న లీమ్స్ వైద్యులు డా:రాంరాజ్



శంషాబాద్, మేజర్‌న్యూస్ (సెప్టెంబర్ 12) : ఇటీవల శంషాబాద్ మున్సిపల్ పరిధిలోని లీమ్స్ ఆస్పిటల్ వైద్యులు అరుదైన బ్రైన్ సర్జరీ సేసి వ్యక్తిని కాపాడారు. ఇందుకు లీమ్స్ చైర్మన్ డాక్టర్ రాంరాజ్, డాక్టర్ భరత్‌సింహాలను ఎస్సీస్టీ కమీషన్ మాజీ సభ్యులు చిల్కమర్రి నర్సింహా శాలువాతో సన్మానించి అభినందనలు తెలియ చేశారు. డబ్బులు లేకపోయినా మానవతా దృక్పదంతో కరీదుతో కూడిన మెదడు ఆపరేషన్ చేసి పేషంటును కాపాడిన లీమ్స్ ఆస్పిటల్‌కు ప్రత్యేక ధన్యవాదాలు తెలియ చేశారు. లాభాపేక్ష లేకుండ పేదలను మెరుగైన వైద్య సేవలందిస్తున్న లీమ్స్ ఆస్పిటల్ భవిష్యత్తులో మెరుగైన ఫలితాలు సిధిస్తుందన్నారు. అందుకు ఇక్కడ డా:రాంరాజ్ ఎంతో కష్టపడుతున్నారన్నారు. వైద్యరంగంలో దాతృత్వం చూపడం న్నతమైన సేవఅని కొనియాడారు.

# విద్యార్థులు చిన్నప్పటి నుంచే నాయకత్వ లక్షణాలు నేర్చుకోవాలి

## మోటివేషనల్ స్పీకర్ సేవక్ కుమార్



విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతున్న మోటివేషనల్ స్పీకర్ సేవక్‌కుమార్

కొడంగల్, మేజర్ న్యూస్ (సెప్టెంబరు 12): విద్యార్థులు చిన్నప్పటి నుంచే నైతిక, సామాజిక, నాయత్వ లక్షణాలు నేర్చుకోవాలని, ఎక్కడ అవకతవకలు, అన్యాయాలు జరిగినా.. ప్రశ్నించాలని మోటివేషనల్ స్పీకర్ సేవక్ కుమార్ అన్నారు. గురువారం కొడంగల్ పట్టణంలోని రాఘవేంద్ర ఫంక్షన్ హాలులో తెలంగాణ ఉద్యమకారుల ఐక్యవేదిక ఆధ్వర్యంలో లయన్స్‌క్లబ్, రామక్రిష్ణ సేవా సమితి వారి సహకారంతో నిర్వహించిన అవగాహన సదస్సులో ఆయన పాల్గొని మాట్లాడారు. సదస్సులో పాల్గొన్న కొడంగల్ పట్టణంలోని వివిధ పాఠశాలలు, ప్రభుత్వ జూనియర్, డిగ్రీ కళాశాలల విద్యార్థులను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ మానవ రూపంలో ఈ భూలోకంలో అడుగు పెట్టేందుకు తల్లి గర్భంలో కణమైనది మొదలుకొని ఎన్నో ఒడిదొడుకులు జయించింది మానవ జీవితం అన్నారు. తల్లిదండ్రులు లేకపోతే మనుషులుగా ఈ భూలోకంలో ఉండలేమని, అలాంటి తల్లిదండ్రులను కంటికి రెప్పలా కాపాడుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. యుక్త వయసు రాగానే జీవితం, ఉద్యోగం, పెళ్లాం, పిల్లలు అనుకుంటూ అసలు జన్మనిచ్చి పెంచి పెద్ద చేసిన వారిని వదిలేయడం సరైంది కాదన్నారు. పరీక్షల్లో ఫెయిల్ అయితే, ప్రేమలో విఫలమయ్యాయమని ఆత్మహత్యలే శరణ్యమంటూ తల్లిదండ్రులకు గర్భశోకం మిగులుస్తున్నారని ఇదీ సరైంది కాదన్నారు. తల్లిదండ్రులే అసలైన హీరోలు అని, వారే నిజమైన దైవాలని వారిని పూజించి గౌరవించాలన్నారు. ఒక సారి తప్పితే మళ్లీ ప్రయత్నం చేయాలే తప్ప మానసికంగా క్రుంగిపోవడం మానుకోవాలన్నారు. గమ్యం చేరేందుకు ఎన్నో ఆటంకాలు ఎదురైనా ఎవరెన్నీ ఇబ్బందులకు గురి చేసినా లక్ష్యాన్ని చేరుకోవాలని సూచించారు. మద్యపానం, దూమపానం లాంటి చెడు వ్యసనాలకు అలవాటు పడి బంగారు భవిష్యత్‌ను నాశనం చేసుకోవద్దు అన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ఉద్యమకారుల ఐక్యవేదిక జిల్లా అధ్యక్షుడు ఎరన్‌పల్లి శ్రీనివాస్, జిల్లా డిప్యూటీ డీఎం అండ్ హెచ్‌వో డాక్టర్ రవీంద్రయాదవ్, ఎంఈవో రాంరెడ్డి, మాజీ ఎంపీపీ ముద్దప్పదేశ్‌ముఖ్, పీఏసీఎస్ చైర్మన్ కటకం శివకుమార్‌గుప్త, నవీన ఆదర్శ ఉన్నత పాఠశాల ప్రిన్సిపాల్ డివి.నరేశ్‌రాజ్, తెలంగాణ విద్యావంతుల వేదిక రాష్ట్ర కార్యదర్శి రవీందర్‌గౌడ్, జిల్లా కన్వీనర్ గౌరారం గోపాల్, రామక్రిష్ణ సేవా సమితి సభ్యులు బాకారం చంద్రశేఖర్, లయన్స్‌క్లబ్ సభ్యులు దాసప్ప యాదవ్, భీమారాజు, అంబేద్కర్ యువజన సంఘం నియోజకవర్గ అధ్యక్షుడు యు.రమేశ్‌బాబు తదితరులు పాల్గొన్నారు.



అవగాహన సదస్సులో బీఆర్.అంబేద్కర్, సావిత్రిబాయి, జ్యోతిరావుపూలే, ప్రొఫెసర్ జయశంకర్ తదితరుల చిత్రపటాలకు నివాళులు

# సీఎం సహాయనిధికి టీఎన్జీవో'స్ ఒకరోజు వేతనం విరాళం

- టీఎన్జీవో'స్ సభ్యత్వాలు సమర్థవంతంగా నిర్వహించాలి
- టీఎన్జీవో'స్ జిల్లా అధ్యక్షుడు రవి ప్రకాష్




మేడ్చల్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (సెప్టెంబర్ 12)ః తెలంగాణ రాష్ట్రంలో వరద భాదితులకు అండగా ముఖ్యమంత్రి సహాయనిధి కి అన్ని ప్రభుత్వ ఉద్యోగులు తమ ఒక్కరోజు జీతాన్ని విరాళంగా ఇవ్వాలని టీఎన్జీవో'స్ మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా అధ్యక్షుడు రవి ప్రకాష్ అన్నారు. ఈ సందర్భంగా మేడ్చల్ జిల్లా కలెక్టరేట్లో ఉద్యోగ సంయుక్త కార్యాచరణ కమిటీ జిల్లా కార్యవర్గ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా టీఎన్జీవో'ల జిల్లా అధ్యక్షుడు రవి ప్రకాష్ మాట్లాడుతూ... ఇటీవల మునుపెన్నడూ రాని అకాల వర్షాల కారణంగా నష్టం వాటిల్లిందని,



అందుకు తమ వంతు సహకారం ప్రభుత్వానికి అందించాలనే సంకల్పంతో ఉద్యోగులు ఒక రోజు వేతనం సీఎం సహాయ నిధికి ఇవ్వడం ఆదర్శనీయమని పేర్కొన్నారు. అలాగే ఇటీవల బదిలీ అయిన ఉద్యోగ నాయకుల సేవలను గౌరవిస్తూ వారికి ప్రత్యేక సన్మాన కార్యక్రమం ఏర్పాటు చేయడం అభినందనీయమని తెలిపారు. వారు ఉద్యోగ సంఘానికి చేసిన సేవలు, కృషిని ప్రశంసించారు. టీఎన్జీవో'స్ ఇళ్ల నిర్మాణంపై విశ్లేషణ జరిపి, అందరి సమగ్ర మద్దతుతో ప్రతిపాదనలు అమలు చేయడానికి చర్యలు తీసుకుంటామని తెలిపారు. 2024-2025 సంవత్సరానికి సభ్యత్వాల నమోదు ప్రక్రియను సమర్ధవంతంగా నిర్వహించేందుకు యూనిట్ అధ్యక్షులు, కార్యదర్శులు సభ్యత్వాలను ప్రోత్సహించేందుకు కృషి చేయాలని అన్నారు. ఉద్యోగుల పెండింగ్ సమస్యలు చర్చించి వీటిని త్వరలో పరిష్కరించేందుకు రాష్ట్ర కార్యవర్గం దృష్టికి తీసుకు వెళ్తానని ఆయన పేర్కొన్నారు. ఈ సమావేశంలో.. వివిధ యూనిట్లు, ఫోరంల అధ్యక్షులు, కార్యదర్శులు, జిల్లా కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

# అన్నం పరబ్రహ్మ స్వరూపిని – చైర్మన్ బోయపల్లి కొండల్ రెడ్డి



గణేష్ నగర్‌లో అన్నధానం చేస్తున్న, చైర్మన్, వైస్ చైర్మన్, అబ్బవతిని నర్సింహాలు.

ఘట్‌కేసర్ రూరల్, మేజర్‌న్యూస్(సెప్టెంబర్ 12) : అన్నం పరబ్రహ్మ స్వరూపినని పోచారం మున్సిపల్ చైర్మన్ బోయపల్లి కొండల్ రెడ్డి అన్నారు. పోచారం మున్సిపాలిటీ పరిధి నారపల్లి గణేష్ నగర్ కాలనీ కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వినాయక మండపం వద్ద అన్నదాత స్థానిక బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు అబ్బవతిని నర్సింహా ఏర్పాటు చేసిన అన్నధాన కార్క్రమాన్ని, అన్నోజగూడ శ్రీ లక్ష్మీ నర్సింహా స్వామి కాలనీలో శివ యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అన్నధాన కార్యక్రమాన్ని వైస్ చైర్మన్ నానావత్ రెడ్యా నాయక్‌తో కలసి వినాయకునికి ప్రత్యేక పూజలు చేసిన అన్నధాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా చైర్మన్ కొండల్ రెడ్డి మాట్లాడుతూ గణనాధుని ఆశీస్సులు ప్రజలందరిపై ఎల్లవేళలా ఉండాలని కోరుకున్నారు. అన్ని దానాలకన్న అన్నధానం ఎంతో గోప్పదని అన్నారు. అనంతరం అన్నదాతలను శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు అబ్బవతిని సరితస్వామి, సుర్వీ రవీందర్ గౌడ్, నాయకులు అబ్బవతిని నర్సింహా, మందాడి నరేందర్ రెడ్డి, బోయపల్లి సత్తిరెడ్డి, నల్లవెల్లి శేఖర్ ముదిరాజ్, జితేందర్ నాయక్, కె.ఎం.రెడ్డి, బోయపల్లి రాజేశ్వర్ రెడ్డి, శివ యూత్ ఫౌండర్ పి.లక్ష్మణ్ యాదవ్, అధ్యక్షులు సూర్య నాయక్, ఉపాధ్యక్షుడు సాయి కుమార్, కార్యదర్శి గోపి, నాయకులు శ్రీకాంత్ చౌదరి, ఆయోధ్య, శ్రీనివాస్ రెడ్డి, ఎం.శ్రీను, నల్లవెల్లి మురళి ముదిరాజ్, సంతోష్ నాయక్, శ్రీధర్, కనకేష్, రవి, రవీందర్, శ్రీకాంత్, రాజు, రాజ్ కుమార్, వినోద్, నర్సింగ్, గణేష్ నగర్ కమిటి సభ్యులు, శివ యూత్ సభ్యులు పాల్గొన్నారు.



శ్రీ లక్ష్మీ నర్సింహా స్వామి కాలనీలో అన్నధానం చేస్తున్న చైర్మన్, వైస్ చైర్మన్, శివ యూత్ సభ్యులు.

# గణపతి నిమర్జనం భక్తిశ్రద్ధలతో నిర్వహించాలి

- యువ నాయకుడు కర్రే వినోద్ కుమార్



కుల్కచర్ల రూరల్, మేజర్ న్యూస్ (సెప్టెంబర్ 12)ః గణపతి నిమర్జనం భక్తిశ్రద్ధలతో నిర్వహించా లని యువ నాయకుడు కర్రె వినోద్ పేర్కొన్నారు. గురువారం పత్రిక సమావేశంలో ఆయన మాట్లాడుతూ... గణపతో విగ్రహాలు పెట్టేటప్పుడు చూపించే శ్రద్ధ నిమజ్జనం చేసేప్పుడు కూడా చూపించాలని అన్నారు. గణపతి విగ్రహాలను విసిరేయడం, తొక్కటం, సుత్తులు, గడ్డపారలు వంటివి ఉపయోగించి విరిచివేయడం, నీళ్లు లేని చోట పడేయడం వంటివి చేయరాదన్నారు. నిమర్జనం చేసే ప్రక్రియ కూడా పూర్తిగా తెలుసుకొని భక్తి శ్రద్ధతో చేయాలన్నారు.

# ఢిల్లీలో కేంద్ర నేవీ హెడ్ క్వార్టర్‌ను సందర్శించిన ఎమ్మెల్యే డాక్టర్ టి.రామ్మోహన్ రెడ్డి



నేవీ రాడార్ స్టేషన్‌ను సందర్శిస్తున్న పరిగి ఎమ్మెల్యే టీఆర్ఆర్.

పరిగి,మేజర్ న్యూస్ (సెప్టెంబర్ 12)ఃఢిల్లీ పర్యటనలో ఉన్న ఎమ్మెల్యే డాక్టర్ టి.రామ్మోహన్ రెడ్డి బుధవారం రాత్రి నేవీ హెడ్ క్వార్టర్ ను సందర్శించారు. ఈ సందర్భంగా సంబంధిత అధికారులతో కలిసి నేవీ రాడార్ (జల అంతర్గాములు) లను వీక్షించి మరియు వాటి పనితీరును అధికారులతో తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..త్వరలో పరిగి నియోజకవర్గం పూడూరు మండలంలో ఏర్పాటు కాబోతున్న నేవీ రాడార్ వల్ల ప్రాంత అభివృధి మరియు దేశ వ్యాప్తంగా నియోజక వర్గానికి గుర్తింపు వస్తుందన్నారు.

# నేడు గ్రామ పంచాయతీ కార్యాలయాల్లో ఓటరు లిస్ట్ విడుదల

- మార్పులు చేర్పులు ఉంటే కార్యదర్శికి తెలియజేయండి
- పరిగి మండల అభివృద్ధి అధికారి ఎం.ఎ.కరీం

పరిగి,మేజర్ న్యూస్ (సెప్టెంబర్ 12)ః నేడు మండల పరిధిలోని అన్ని గ్రామపంచాయతీలో ఓటర్ లిస్ట్ విడుదల (పబ్లిష్) చేయడం జరుగుతుందని పరిగి మండల అభివృద్ధి అధికారి ఎం.ఎ. కరీం గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆయా గ్రామ ప్రజలు గ్రామపంచాయతీకి వెల్లి ఓటరు లిస్ట్ లో ఏవైనా మార్పులు చేర్పులు ఉంటే సరిచూసుకొని వెంటనే సంబంధిత గ్రామ పంచాయతీ కార్యదర్శికి తెలియజేయాలని సూచించారు.

# పట్లూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని తనిఖీ చేసిన డిఎంహెచ్ఒ పల్వాన్ కుమార్



మాట్లాడుతున్న డిఎంహెచ్ఓ పల్వాన్ కుమార్.

మర్పల్లి,మేజర్‌న్యూస్(సెప్టెంబర్ 12): మర్పల్లి మండలం, పట్లూర్ గ్రామంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా వైద్య, ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ పాల్వాన్ కుమార్ గురువారం తనిఖీ చేశారు. రోగులకు అందుతున్న సేవల గురించి మెడికల్ ఆఫీసర్ ను, పేషంట్లను అడిగి తెలుసుకున్నారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలోని సిబ్బంది రోగుల పట్ల సానుకూల దృక్పథంతో ఉండాలని, ఏమాత్రం నిర్లక్ష్యం వహించకుండా రోగులకు నాణ్యమైన సేవలు అందించాలని ఆదేశించారు. ఫార్మసీ స్టోర్‌లోని మందులను, లాబరేటరీని పరిశీలించి సిబ్బందికి తగు సూచనలు చేశారు. అనంతరం అవుట్ పేషంట్, ఇన్ పేషంట్ రిజిస్టర్ లను, వ్యాక్సిన్ నిల్వ ఉంచు ఐఎల్ఆర్, డీప్ ఫ్రీజర్లను తనిఖీ చేశారు. వీటి నిర్వహణ పట్ల వైద్యాధికారి, సిబ్బందికి తగు సూచనలు చేశారు. గర్భవతులకు అన్ని రకాల పరీక్షలు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో చేయించాలని, సాధారణ ప్రసవాలను ప్రోత్సహించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ రవీంద్ర యాదవ్, డాక్టర్ బుచ్చిబాబు తదితరులు పాల్గొన్నారు.

# వినాయక పూజల్లో పాల్గొన్న ఎంపీ  కొండా విశ్వేశ్వర్ రెడ్డి



బాలాపూర్ మేజర్ న్యూస్( సెప్టెంబర్ 12): బడంగ్పేట్ కార్పొరేషన్లోని పలు వినాయక విగ్రహం మండపాలను సందర్శించిన  ఎంపీ కొండ విశ్వేశ్వర్ రెడ్డి విగ్నేశ్వరునికి  ప్రత్యేక పూజలు నిర్వహించారు.మహేశ్వరం నియోజకవర్గంలోని బడంగ్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ నాదర్గుల్, గుర్రం గూడ, అల్మాస్గూడ లోని వివిధ డివిజన్లను గణేష్ నవరాత్రి ఉత్సవాలలో భాగంగా ఏర్పాటు చేసిన వినాయక మండపాలలో గణనాథునికి చేవెళ్ల పార్లమెంట్ సభ్యులు కొండా విశ్వేశ్వర్ రెడ్డి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మహేశ్వరం నియోజకవర్గ ఇన్చార్జి అందెల శ్రీరాములు యాదవ్ తో కలిసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేషన్ అధ్యక్షులు చెరుకుపల్లి వెంకటరెడ్డి, స్థానిక కార్పొరేటర్లు తోట శ్రీధర్ రెడ్డి, నిమ్మల సునీత శ్రీకాంత్ గౌడ్, ఇంద్రసేన, గడ్డం లక్ష్మారెడ్డి, దడిగ శంకర్, రామిడి మాధురి వీర కర్ణ రెడ్డి, కాంట్రాక్టు కార్పొరేటర్లు శివారెడ్డి, జెక్కిడి జంగారెడ్డి, బిజెపి సీనియర్ నాయకులు ఏనుగు రామిరెడ్డి, సహకార బ్యాంకు డైరెక్టర్ పెతుల పుల్లారెడ్డి, తోటా ప్రతాప్ రెడ్డి, ఏనుగు వెంకటరెడ్డి, జెక్కిడి మధుసూదన్ రెడ్డి, రామిడి శూరకర్ణ రెడ్డి, నిమ్మల రవికాంత్ గౌడ్, మంత్రి మహేష్, నరసింగ యాదవ్, కొండా శ్యాంసుందర్ రెడ్డి, కొండ హేమంత్ రెడ్డి, బిజెపి బీజేవైఎం నాయకులు  కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు. గణేష్ ఉత్సవ సమితి కమిటీ వాళ్ళు విచ్చేసిన అతిథులను శాలువాతో ఘనంగా సత్కరించి లడ్డు ప్రసాదాలు అందజేశారు.

# పెద్దగోల్కొండలో భారతీయ జనతాపార్టీ  సర్వ సభ్యత్వ నమోదు



శంషాబాద్, మేజర్న్యూస్ (సెప్టెంబర్ 12) : శంషాబాద్ మండలం పెద్దగోల్కొండ గ్రామంలో భారతీయ జనతాపార్టీ రంగారెడ్డి జిల్లా ఆద్వర్యంలో సర్వ సభ్యత్వ నమోదు కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భారతీయ జనతాపార్టీ నాయకులు మాజీ కేంద్రమంత్రి రాజీవ్ చంద్రశేఖర్ ముఖ్యఅతిథులుగా పాల్గొన్నారు. పెద్దగోల్కొండ గ్రామంలో ఇంటింటికి బీజేపీ సభ్యత్వ నమోదు నిర్వహించారు. అనంతరం నిర్వహించిన బీజేపీ పదాధికారుల సమావేశంలో మాజీ కేంద్ర మంత్రి మాట్లాడుతు... కేంద్రంలో నరేంద్ర మోదీ పరిపాలన చూసి నేడు దేశ వ్యాప్తంగా భారతీయ జనతాపార్టీ సభ్యం ప్రజలు స్వయంగా తీసుకుంటున్నారు. అందుకు ఆనలైనులో బీజేపీ సభ్యత్వ నమోదు అధికంగా పెరగడమే అందుకు నిదర్శనమన్నారు. తెలంగాణ రాష్ట్రంలో కూడా భారీ స్థాయిలో బీజేపీ సభ్యత్వం కోసం ప్రజలు ముందుకు రావడం మంచి పరిణామన్నారు. అందుకు బీజేపీ శ్రేణులు మెరుగా పనిచేసి భారీ స్థాయిలో సభ్యత్వ నమోదు చేసి భారతదేశ అభివృద్ధి కోసం బీజేపీ ప్రభూత్వలను దేశ వ్యాప్తంగా ఏర్పటు చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా అధ్యక్షులు బొక్క నర్సింహారెడ్డి, ఎమ్మెల్సీ రామచందర్రావ్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బుక్క వేణుగోపాల్, రాజ్భూపాల్ గౌడ్, ప్రేంరాజ్ యాదవ్, తోకల శ్రీనివాస్ రెడ్డి, అంజన్కుమార్ గౌడ్, బీజేవైఎం రాష్ట్ర అధ్యక్షులు సెవెళ మహేందర్, జిల్లా ప్రధాన కార్యదర్శి కొమురయ్య, అసెబ్లీ కన్వీనర్ మల్లేశ్ యాదవ్, మహేశ్వరం ఎంపీపీ వెంకటేశ్, ఓబీసీ మోర్చా జిల్లా అధ్యక్షులు లక్ష్మీనారాణ, శంషాబాద్ అధ్యక్షులు చిటికెల వెంకటయ్య, అత్తాపూర్ అధ్యక్షులు విజయ్ కుమార్, మైలార్దేవులపల్లి అధ్యక్షులు జనార్ధన్, నర్సింగ్ అధ్యక్షులు బిక్షపతి తదితర బీజేపీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



# గర్భిణీ స్త్రీ బాలింత చిన్నారులలో పోషకాహారలోపాన్ని సవరించడమే ఐసిడిఎస్ లక్ష్యం

## ఐసిడిఎస్ సూపర్వైజర్ కవిత



తలకొండపల్లి, మేజర్న్యూస్ (సెప్టెంబర్ 12) : గర్భిణీ స్త్రీ, బాలింతలు, చిన్నారులలోని పోషకాహారలోపాన్ని తగ్గించి వారికి పౌష్టిక ఆహారాన్ని అందించడమే ఐసిడిఎస్ లక్ష్యం అని ఐసిడిఎస్ సూపర్వైజర్ కవిత అన్నారు. ఐసిడీఎస్ అమంగల్ ప్రాజెక్ట్, చుక్కాపూర్ సెక్టార్ లోని వెంకట్రావు పేట గ్రామంలో పోషణ మాసం కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ఐసిడిఎస్ సూపర్వైజర్ కవిత హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గర్భిణీ స్త్రీలలో, బాలింతలలో, పిల్లలలో, పోషకహర లోపాన్ని తగ్గించాలి అన్నారు. పౌష్టికహారం తీసుకోవాలని, అన్ని రకాల విటమిన్స్ ప్రోటీన్స్



ఉండే ఆహారాన్ని తీసుకోవాలని, పిల్లలు వయస్సుకు తగిన బరువు, ఎత్తు ఉండే విదంగా చూసుకోవాలి అని తెలియజేయడం జరిగింది. అలాగే చిన్నారులకు అన్నప్రాసన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. అదేవిధంగా అంగన్వాడి టీచర్ యమున మాట్లాడుతూ గర్భిణీలు, బాలింతలు, తప్పకుండా అంగన్వాడి కేంద్రంలో భోజనం చేయాలని, ప్రతి నెల 1వ తారీకు తమ పిల్లల బరువును చూసుకోవాలని మహిళలకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్వైజర్ కవిత,  ఏఎన్ఎం సునీత, మాజీ ఎంపీపీ లక్ష్మీదేవి రఘురాములు, ప్రాథమిక ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు వెంకటేశ్వర్లు, అంగన్వాడి టీచర్లు నిర్మల, శైలజ, ఆశా వర్కర్లు కొమరమ్మ, సుజాత, సంతోష, బాలింతలు, గర్భిణీలు, చిన్నారులు, తదితరులు పాల్గొన్నారు.

# క్రీడలతో స్నేహ సంబంధాలు మెరుగుపడుతాయి



చేవెళ్ల, మేజర్న్యూస్ (సెప్టెంబరు 12)ః క్రీడలతో స్నేహ సంబంధాలు మెరుగుపడుతాయని చేవెళ్ల సీనియర్ సివిల్ జడ్జీ దశరథ రామయ్య, జూనియర్ సివిల్ జడ్జీ కిరణ్కుమార్ అన్నారు. సైబరాబాద్ పోలీసుల ఆధ్వర్యంలో గురువారం చేవెళ్లలోని క్రీడా మైదానంలో వాలీబాల్ టోర్నమెంట్ నిర్వహించారు. ఈసందర్భంగా 14జట్లు పోటీ పడ్డాయి. ఉదయం నుంచి సాయంత్రం వరకు పోటీలు ఉత్సాహంగా సాగాయి. ఫైనల్ మ్యాచ్లో సైబరాబాద్ జట్టు విజయం సాధించగా, దేవునిఎర్రవల్లి జట్టు ద్వితీయ స్థానం, ఆలూరు జట్టు తృతీయ స్థానంలో నిలిచాయి. క్రీడాకారులకు న్యాయమూర్తుల చేతుల మీదుగా జ్ఞాపికలతో పాటు నగదు బహుమతి అందజేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ.... యువత చెడు అలావాట్లకు దూరంగా ఉండాలన్నారు. ఖాళీ సమయాన్ని క్రీడల కోసం వినియోగించాలని సూచించారు. గ్రామీణ ప్రాంతాల్లో ఎంతో మంది ప్రతిభ గల క్రీడాకారులు ఉన్నారని, వారిని గుర్తించి బయటి ప్రపంచానికి తెలియజేయాల్సిన అవసరం ఉందని అభిప్రయాపడ్డారు. యువతను క్రీడల్లో ప్రోత్సహించడానికి ఇలాంటి టోర్నమెంట్లు దోహదపడతాయన్నారు. టోర్నమెంట్ నిర్వహించిన చేవెళ్ల పోలీసులను న్యాయమూర్తులు ప్రత్యేకంగా అభినందించారు. ఈకార్యక్రమంలో ఇన్స్పక్టర్లు భూపాల్శ్రీధర్, రమేష్నాయుడు, ఎస్సైలు శ్రీకాంత్రెడ్డి, ప్రదీప్కుమార్, ఉపాధ్యాయుడు పరమేశ్వర్ పాల్గొన్నారు.

# పౌష్టికాహారంతోనే ఆరోగ్యం

★ సీడీపీవో శాంతిశ్రీ, ఎంపీడీవో సరిత ★కందుకూరులో జాతీయ పోషణ మాసోత్సవాలు





కందుకూరు, మేజర్న్యూస్( సెప్టెంబర్ 12):పౌష్టికాహారం తీసుకుంటేనే చిన్నారులు, బాలింతలు, గర్భిణీలు ఆరోగ్యంగా ఉంటారని సీడీపీవోశాంతిశ్రీ, ఎంపీడీవో సరిత లు అన్నారు.జాతీయ పోషణ మాసోత్సవాలలో భాగంగా గురువారం కందుకూరు మండల పరిషత్ సమావేశం మందిరంలో నిర్వహించిన కార్యక్రమానికి కందుకూరు ఎంపీడీవో, ఐసీడీఎస్ ప్రాజెక్ట్ మహేశ్వరం సీడీపీవో శాంతిశ్రీలు పాల్గొన్నారు. సీడీపీవో మాట్లాడుతూ..ప్రస్తుత పరిస్థితితుల్లో పోషకాహారం ఎంతో అవసరం అని వాటి ప్రాముఖ్యతను వివరించారు. మానవ శరీరానికి కావల్సిన పోషకాలు, వివిధ పదార్థాలలో ఉండే పోషక విలువలు, వాటితో ఆరోగ్యంపై అవగాహన కల్పించారు. ఎంపీడీవో సరిత మాట్లాడుతూ... సమతుల్య ఆహారంతో సంపూర్ణ ఆరోగ్యం లభిస్తుందని అన్నారు.పూర్వ ప్రాథమిక , విద్యా ప్రాముఖ్యత గురించి వివరించారు.మండలంలోని వివిధ అంగన్వాడీ టీచర్లు స్థానికంగా విరివిరిగా లభించే తృణధాన్యాలు, పప్పు దినుసులు, ఆకుకూరలతో వివిధ రకాల పంటలను తయారు చేసి ఫుడ్ స్టాల్ను ఏర్పాటు చేశారు. జాతీయ పోషణ మాసోత్సవంలో " మాకే నామ్ ఏక్పేడ్ " అనే లక్ష్యంలో భాగంగా ఎంపీడీవో కార్యాలయం ప్రాంగణంలో చెట్లు నాటారు. అనంతరం గర్భిణీలకు శ్రీమంతం కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో కందుకూరు పీహెచ్ఎన్ భారతి, ఐసీడీఎస్ సూపర్వైజర్లు ఇందిర, సబిత,శ్రీలత, అంగన్వాడీ టీచర్లు, లబ్ధిదారులు పాల్గొన్నారు.

# దయనీయంగా మారిన రోడ్డును పూడ్చి వేయించిన కార్పొరేటర్ తలారి చంద్రశేఖర్



గండిపేట్, మేజర్న్యూస్ (సెప్టెంబర్ 12) :  నార్సింగి మున్సిపాలిటీ పరిధిలోని ఒకటవ వార్డులోప్రజల సమస్యల పరిష్కారానికి చొరవతో పని చేస్తున్నట్లు కార్పొరేటర్ తలారి చంద్రశేఖర్ అన్నారు. బైరాగిగూడ నుంచి నార్సింగికి వెళ్లే ప్రధాన రోడ్డు మార్గం ఈ మధ్య కాలంలో కురిసిన వర్షాల కారణంగా దయనీయ స్థితికి చేరింది. ఈ రోడ్డు మార్గంలో ప్రయాణం సాగించాలంటే చుట్టుపక్కల వారు నరకయాతన పడుతుండటంతో గురువారం గంధంగూడ బైరాగిగూడ పరిసర కాలనీవాసులు కలిసి జేసీబీ డోజర్లతో రోడ్డు మార్గంలోఉన్న గుంతలను పూడ్చి వేయించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. వర్షాల కారణంగా దెబ్బ తిన్న రోడ్ల సమస్యకు పరిష్కారం చూపినట్లు వివరించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ తలారి చంద్రశేకర్, బీజేఎంసీ కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు తలారి ప్రేమ్కుమార్, సీనియర్ నాయకులు భోగాల శ్రీనివాస్, నాగార్జునరెడ్డి, రమేష్, పీఎస్ కుమార్, ఆల్ కాలనీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



జల్ పల్లి, మేజర్ న్యూస్ (సెప్టెంబర్ 12):దైవభక్తితో అందరూ ఆ భగవంతుని పూజలు చేయాలని జల్ పల్లి మున్సిపాలిటీ శ్రీ రామ కాలనీలో చిన్ని గణపయ్యకు పూజలు చేస్తు, తమ భక్తిని చాటుకున్న చిన్నారులు.

# నీళ్ళేండి పాయే.. పంటలు ఎర్రవాయే!

- నష్టపరిహారం రాదా? ఇదెక్కడి చోద్యం
- పొలం నిండ నీళ్ళుంటేనే పరిహారమా?
- అధికారుల కాకిలెక్కలు... రైతులకు నష్టం


నీళ్ళతొ నిండి ఎర్ర బారిన పత్తిరైతు, పి..తుల్జమ్మ సాయన్న

మర్పల్లి మేజర్‌న్యూస్ (సెపెంబర్12)గత వారం రోజుల నుండి ఎడ తెరిపి లేకుండా కురిసినా వర్షానికి ప్రభూత్వం రైతులు దిగులు చెందకుండి ఎకరాకు పది వేల నష్టపరిహారం ఇస్తామనీ హామీలు ఇవ్వడంతో కొన్నదాంట్లో కొసర అన్నట్లు వేలాది రూపాయలు పెట్టుబడికి కనీసం సహాయం అందుతున్నదన్నది కూడా నిరాషే మిగులు తుంది కొందరు రైతులు నిట్టూరవాస్తున్నారు. మర్పల్లి మండలంలోని అదికశాతం రైతులు వర్షాధార పంటల పై ఆధార పడి జీవిస్తూన్నారు. మండల రైతులు ఖరీఫ్ సీజన్‌కు గాను పత్తి, మొక్కజొన్న, పెసర ,మినుము,జొన్న మొదలగు పంటుల పండిస్తూన్నారు. ఆగష్టు నెలలో ధారా వాయికంగా కురిసినా వర్షానికి,ట వాలుగా ,గేత పాటులో ఉన్న పంట పొలాలు పూర్ధిగా వర్షంలో మునిగి పొయాయి గత రెండు మూడు రోజుల నుండి కొంత వర్షం ఉపశమనం ఇవ్వడంతో నీళ్ళులో ఉన్న పంటులు కొంత ఎండు ముఖం పట్టాయి కాని నీళ్ళలో ఉన్నపుపడు వ్యవసాయ అధికారులు ఎక్కడ సర్వేలు నిర్వహించినట్లు లేదనీ కొందరు రైతులు పేర్కోంటున్నారు. ఇప్పుడ ఎండిన పంటలకు పంట నష్ట పరిహారం రాదా నీళ్ళలో నిండిన పంటలు ఎర్రబారి మొక్కలు ఏపుగా పెరగక పోవడం నీళ్ళలో మునిగిన పంటులు మళ్లి పండుతాయా లేక మొక్కలు మరణిస్తాయా అన్నది వ్యవసాయ అధికా రులకు తెలియాదా అని కొందరు మండల రైతులు ప్రశ్నిస్తున్నారు. నీళ్లుంటేనే పంటలకు నష్ట పరిహారం అంటూ వ్యవసాయ అధికారులు కూర్చున్న దగ్గరనే కాకి లెక్కలు స్తున్నారా? అయితే నిజమైనా రైతులకు నష్ట పరిహారం చుక్కలు చూస్తునట్లే అని కొందరు రైతుల ఆగ్రంయిస్తున్నారు. గత మార్చీలో కూడా తీవ్ర వర్షభావతంతో మండ లంలో అధిక శాతం రైతులు టమోట, మొక్కజొన్న కూరగాయల పంటలు నష్ట పోయినా వ్యవసాయ అధికారల చేతి వాటంతో నీళ్ళు లేని వర్షాధార పంటు వేసుకున్న రైతులకు నష్ట పరిహారం వచ్చినట్లు కొందరు రైతులు తెలిపారు. అధికారులు రైతులు కుమ్మకై వాటాలుగా పంచుకున్నట్లు కొన్ని ఆరోపనలు కూడా ఉన్నాయి మళ్ళి ఇదే తంతూ కొనసాగుతుందా అని కొందరు రైతులు విచారం వ్యక్త చెస్తూన్నారు. మా పంటలను ఎవ్వరు చూడలే మాకున్న పది ఎకరాలలో బొప్పాయ. పత్తి,కంది పంటలు వేయగా పత్తి నీళ్లు నిండి ఎర్రబారగా,బొప్పాయి,వానలవల్ల నష్ట పొయింది. ఇక రెండెకరాలలో కంది పంట వత్తగా నీరుకు ఎర్రబారి నష్టపోయింది వ్యవసాయ అధికారులు ఇప్పటి వరకు మా పొలాలను చూడలేదు నష్టపరిహారం ఎలా ఇస్తారనీమర్పల్లి గ్రామానికి చెందిన రైతు పులుమద్ది తుల్జమ్మసాయన్నలు తెలిపారు.



# 10 క్వింటాళ్ల రేషన్ బియ్యం పట్టివేత

- కేసు నమోదు చేసిన పరిగి పోలీసులు


రేషన్ బియ్యంను పట్టుకున్న పరిగి ఎస్సై సంతోష్ కుమార్.

పరిగి, మేజర్ న్యూస్ (సెప్టెంబర్ 12)ఃఅక్రమంగా తరలిస్తున్న రేషన్ బియ్యాన్ని పట్టుకున్న సంఘటన పరిగి పోలీసు స్టేషన్ పరిధిలో గురువారం చోటు చేసుకుంది. వివరాల్లోకి వెళితే పరిగి ఎస్సై సంతోష్ కుమార్ తెలిపిన వివరాల ప్రకారం.... షాద్ నగర్ గ్రామానికి చెందిన కేతావత్ రాహుల్, కుల్కచర్ల మండలం గుబ్బడి తండా కు చెందిన కేతావత్ బలరాం ఇద్దరు కలిసి వివిధ గ్రామాల్లో ప్రజల వద్ద ప్రభుత్వ రేషన్ బియ్యాన్ని తక్కువ ధరకు కొనుగోలు చేసి ఎక్కువ ధరకు అమ్ముతున్నట్లు తెలిసింది. నమ్మదగిన సమాచారం మేరకు బుధవారం సాయంత్రం పరిగి మండలం రాఘువ పూర్ చౌరస్తా దగ్గర రేషన్ బియ్యం తరలిస్తున్నట్లు సమాచారం రావడంతో వెంటనే వెళ్లి బియ్యం తరలిస్తున్న ట్రాలి ( మహేంద్ర జితో- టిఎస్ 34 టిఎ 8714) ను స్వాధీనం చేసుకుని పోలీస్ స్టేషన్ కు తరలించినట్లు తెలిపారు. రేషన్ బియ్యం పట్టుకుని డిప్యూటీ తహశీల్దార్ సివిల్ సప్లై వికారాబాద్ కు సమాచారం అందించగా గురువారం వాటిని పరిశీలించి రేషన్ బియ్యంగా పరిగణించారు. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ సంతోష్ కుమార్ తెలిపారు.

# ఉత్తమ ఉపాధ్యాయులకు సన్మానం

కోట్ పల్లి,మేజర్‌న్యూస్(సెప్టెంబర్ 12): ప్రతి ఉపాధ్యాయుడు ఓ మంచి లక్ష్యంతో పని చేయాలని ఎంపీడీవో డానియల్ అన్నారు. గురువారం మండల ఎంఈఓ కార్యాలయంలో మండల స్థాయి ఉత్తమ ఉపాధ్యాయులకు సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ఎంతటి ఉన్నత పదవులు చెప్పట్టిన ఉపాధ్యాయుని పాత్ర కీలకమని అన్నారు. అనంతరం మండల స్థాయి ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపికైన పి సునీత మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల జిన్నారం, పి జయ శ్రీ మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల బీరోలు, డి మల్లేశ్వరి మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల బుగ్గాపురం, కే నరేష్ మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాల కొత్తపల్లి, కే మౌనిక మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల అన్నాసాగర్, డి యాదమ్మ (ఎస్జిటి) మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాల కొత్తపల్లి, పి నర్సింలు మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల కరీంపూర్, ఏ లావణ్య ఎన్నారం, బి జ్యోతి జిన్నారం, డి మల్లేశం స్కూల్ అసిస్టెంట్ ఎస్ఎస్ జడ్పీహెచ్ఎస్ కోటపల్లి, రామకృష్ణ గౌడ్ జడ్పీహెచ్ఎస్ బార్వాద్, శ్రీలత సిఆర్టి తెలుగు పండిత్ కోటపల్లి కేజీబీవీ..


తెలంగాణ గవర్నమెంట్ అవార్డుల గ్రహీతలు

జిల్లాస్థాయిలో ఉత్తమ అవార్డు పొందిన గ్రహీతలు.. కే మాధవి హిందీ పండిత్ కేజీబీవీ కోటపల్లి, ఎస్ బుచ్చిరెడ్డి, ఫాతిమా బేగం జడ్పిహెచ్ఎస్ కోట్పల్లి, ఉమేష్ జడ్.పి.హెచ్.ఎస్ రాంపూర్, బి ఆంజనేయులు నాగసాన్పల్లి వారికి ఉత్తమ ఉపాధ్యాయులుగా సన్మానించడం జరిగింది అన్నారు. ఈ కార్యక్రమంలో అధికారులు ఉపాధ్యాయులు ఉన్నారు.

# మూసిఉన్న ఇంట్లో బంగారం, వెండి చోరీ


క్లోస్ టీంతో ఆధారాలు సేకరిస్తున్న పోలీసులు.

కుల్కచర్ల రూరల్,మేజర్ న్యూస్ (సెప్టెంబర్ 12)ఃమూసిఉన్న ఇంట్లో చోరీ చేసి 4తులాల బంగారం, 20తులాల వెండి చోరీ జరిగిన ఘటన కుల్కచర్ల మండల పోలీస్ స్టేషన్‌లో చోటుచేసుకుంది. ఎస్ఐ అన్వేష్ రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం.. కుల్కచర్ల మండల పరిధిలోని రాంనగర్ అనుబంద గ్రామమైన సూర్య నాయక్ తండాకి చెందిన జుముకమ్మ ఐదు నెలల క్రితం మరణించడం జరిగింది. దీంతో కుటుంబ సభ్యులు ఉన్న ఇల్లును విడిచిపెట్టి పక్కింట్లో ఉంటున్నారు. కాగా గురువారం ఉదయం 6గంటల ప్రాంతంలో మూసిఉన్న ఇంట్లో బీరువా పగల కొట్టి ఇంట్లో ఉన్న వస్తువులు చిందర వందరంగా చేసి బీరువాలో ఉన్న 4తులాల బంగారం, 20 తులాల వెండి అపహరణకు గురైనట్లు గుర్తించి బాధితుడు గోబ్రియా నాయక్ ఫిర్యాదు చేయడంతో కేసు నమోదు చేసుకొని క్లూస్ టీంతో ఆధారాలు సేకరిస్తున్నట్లు తెలిపారు.

# దివ్యాంగులు స్వయం ఉపాధితో ఆర్థికంగా ఎదగాలి

- డాక్టర్ రెడ్డీస్ ఫౌండేషన్ ప్రతినిధి పిఎన్ శ్రీనివాస్


దివ్యాంగులకు ఆర్థిక సహాయం మంజూరు పత్రం అందిస్తున్న డాక్టర్ రెడ్డీస్ ఫౌండేషన్ ప్రతినిధి పిఎన్ శ్రీనివాస్.

పరిగి,మేజర్ న్యూస్ (సెప్టెంబర్ 12)ఃదివ్యాంగులందరూ స్వయం ఉపాధితో ఆర్థికంగా అభివృద్ధి చెందాలనే లక్ష్యనీ పెట్టుకొని వ్యాపారం చేయాలని, వికలాంగులు ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని డాక్టర్ రెడ్డీస్ ఫౌండేషన్ ప్రతినిధి పిఎన్ శ్రీనివాస్ అన్నారు. గురువారం పరిగి పట్టణ కేంద్రంలో డాక్టర్ రెడ్డిస్ ఫౌండేషన్ అధ్వర్యంలో దివ్యాంగులకు రెండు రోజుల శిక్షణ కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... వికారాబాద్ జిల్లా లోని చిన్న, చిరు వ్యాపారాలు చేసుకుంటూ జీవనం కొనసాగిస్తున్న నిరుపేదలైనటు వంటి దివ్యాంగులను గుర్తించి వారికి వారి ప్రతిభకు తగ్గట్టుగా వారు చేస్తున్న వ్యాపారాలను బలోపేతం చేస్తూ మెరుగైన జీవనోపాధిని పొందడానికై ప్రతి ఒక్కరూ కృషి చేయాలని అన్నారు. వికలాంగుల పింఛను పొందాలంటే సదరం సర్టిఫికెట్ తప్పకుండా అవసరమని అన్నారు. డాక్టర్ రెడ్డీస్ ఫౌండేషన్ క్షేత్రస్థాయిలో పర్యవేక్షణ చేసి అర్హులైన దివ్యాంగులకు గుర్తించి రూ .25 వేల ఆర్థిక సహాయనీ వస్తురూపకంగా అందించడానికి 38 మందికి మంజూరు పత్రాలు అందించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ రెడ్డీస్ ఫౌండేషన్ స్టేట్ మేనేజర్ గురు దేవి, వికారాబాద్ జిల్లా కో ఆర్డినేటర్ రామేశ్వర్, కమ్యూనిటీ మెంటర్స్ సంజీవరావు, ఆర్. రాములు, బి.రాములు, లబ్ధిదారులు లక్ష్మి, కొండయ్య ,శ్రీనివాస్, గణేష్, వెంకటయ్య, షకీల్, మహేష్, పద్మ, సంపూర్ణ, సంతోష్, తదితరులు పాల్గొన్నారు .



# 18వ తేదీ నుంచి డిఈఐఈడి పరీక్షలు

## వికారాబాద్ జిల్లా విద్యాధికారిణి రేణుకాదేవి



వికారాబాద్ జిల్లా ప్రతినిధి,మేజర్‌న్యూస్ (సెప్టెంబర్ 12):ఈ నెల 18 నుంచి డిఈఐఈడి పరీక్షలు డిప్లమా ఇన్ ఎలిమెంటరీ ఎడ్యుకేషన్ ద్వితీయ సంవ త్సరం పరీక్షలు నిర్వహించడం జరుగు తుందని వికారాబాద్ జిల్లా విద్యాధికారిణి రేణుకాదేవి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. 18 నుండి 24వ తేదీ వరకు ఉదయం తొమ్మిది గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు పరీక్షలు జరుగుతాయని చెప్పారు. వికారాబాద్ జిల్లా కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల బాయ్స్ పాఠశాలలో సెంటర్ ను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. మిగతా వివరాల కోసం ఏసీజీ రామ్ రెడ్డిని సంప్రదించాలని సూచించారు.

సూర్య

శుక్రవారం
13 సెప్టెంబర్ 2024

# కందుకూరు లయన్స్ క్లబ్ నూతన అధ్యక్షుడుగా సురసాని విఠల్‌రెడ్డి



కందుకూరు, మేజర్‌న్యూస్ ( సెప్టెంబర్ 12): లయన్స్ క్లబ్ ఆఫ్ కందుకూరు 18 వ అధ్యక్షునిగా ఎన్నికయ్యారు. మండల కేంద్రం టంకరి రామ్‌రెడ్డి పంక్షన్ హాల్లో నిర్వహించిన కార్యక్రమంలో కార్యదర్శిగా తీగల జగదీశ్వర్‌రెడ్డి, కోశాధికారిగా కంచకూరి వేంకటేశ్వర్లు గుప్తాలను పాస్ట్ డిస్టిక్ గవర్నర్ లయన్ ఎస్.రాధాకృష్ణ ప్రమాణ స్వీకారం చేయించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ... కందుకూరు క్లబ్ తరుపున వచ్చే సంవత్సరం డాక్టర్ జి.మహేంద్ర కుమార్ రెడ్డి జిల్లా గవర్నర్‌గా అవుతన్నందున కందుకూరు క్లబ్ బాధ్యత మరింత పెరిగిందన్నారు.కందుకూరు క్లబ్ సభ్యులు వచ్చే విద్యా సంవత్సరం సమిష్టిగా కృషి చేసి జిల్లాన పాలించడంలో మహేంద్రకుమార్‌రెడ్డికి సహకరించాలని సూచించారు. డాక్టర్ మహేంద్రకుమార్ రెడ్డి మాట్లాడుతూ...కందుకూరు క్లబ్ నుండి గవర్నర్ స్థాయికి ఎదగడంలో సహకరించిన ప్రతి ఒక్కరి కృతజ్ఞతలు తెలిపారు. ప్రమాణ స్వీకారం చేసిన క్లబ్ అధ్యక్షుడు విఠల్‌రెడ్డి మాట్లాడుతూ.. తనకు అప్పజెప్పిన బాధ్యతలను సమర్ధవంతంగా నిర్వహిస్తానని, మహేంద్రకుమార్‌రెడ్డిని గవర్నర్‌గా విజయవంతంగా పని చేయడానికి క్లబ్ సభ్యులను సమిష్టిగా ముందుకు తీసుకెళ్తానని తెలిపారు. రీజన్ చైర్మన్ తెప్ప శ్రీనివాస్, జోన్ చైర్మన్ జనార్ధన్‌రెడ్డిలు మాట్లాడుతూ.. కందుకూరు లయన్స్ క్లబ్‌కు మంచి భవిషత్ ఉందని అన్నారు. రీజియన్ చైర్మన్ ఐనవోలు మహేందర్‌రెడ్డి,సెక్రటరీ ఇమ్మడి బుచ్చయ్య, ఆమనుగల్లు క్లబ్ అధ్యక్షుడు, పి.లక్ష్మారెడ్డి, జిల్లాలగూడ చార్టర్‌అధ్యక్షుడు ఎస్.సుధాకర్‌రెడ్డి, మాజీ జడ్పీఫ్లోర్ లీడర్ ఏనుగు జంగారెడ్డిలు నూతన కార్యవర్గానికి అభినందనలు తెలిపారు. కార్యక్రమంలో మాజీ అధ్యక్షులు తాళ్ల అంజయ్య, ఎస్.వెంకటారంగారెడ్డి, బీఆర్. రామ్‌రెడ్డి, బైరు కొండల్‌రెడ్డి, టంకరి కేశవరెడ్డి, నిమ్మ అంజిరెడ్డి, గుండ్ర సుధాకర్‌రెడ్డి, తాళ్ల లింగం తదిలరులు పాల్గొన్నారు.

# మండలంలో బిజెపి సభ్యత్వం నమోదు కార్యక్రమాన్ని వేగవంతం చేసిన నాయకులు

**- కాంగ్రెస్ బిఆర్ఎస్ పార్టీలపై ప్రజలకు నమ్మకం పోయింది - బిజెపి మండల పార్టీ అధ్యక్షుడు మామిడి మధుసూదన్ రెడ్డి**






మొయినాబాద్ మేజర్ న్యూస్ : బిజెపి పార్టీ సభ్యత్వం నమోదు మండల ఇంచార్జ్ పల్లె శేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో గురువారం వెంకటాపూర్, చాకలిగూడ, కేతిరెడ్డిపల్లి, గ్రామాలలో పర్యటించి, సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని వేగవంతం చేశారు. నమోదు కార్యక్రమంలో స్టేట్ కౌన్సిలింగ్ మెంబర్ సన్వెల్లి ప్రభాకర్ రెడ్డి బిజెపి మండల అధ్యక్షుడు మామిడి మధుసూదన్ రెడ్డి లో పాల్గొన్నారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రంగారెడ్డి జిల్లాలో అత్యధిక పర్సంటేజ్ సభ్యత్వం మొయినాబాద్ లో ఉంటుందని, ధీమా వ్యక్తం చేశారు తెలంగాణ రాష్ట్రంలో 10 సంవత్సరాలు అధికారంలో ఉన్న టిఆర్ఎస్ పార్టీ తెలంగాణ ప్రజల నమ్మకాన్ని వమ్ము చేసింది ఇప్పుడు రాష్ట్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ తెలంగాణ ప్రజలకు మాయ మాటలు చెప్పి అధికారంలోకి వచ్చి 9 నెలలు గడుస్తున్నా ఇచ్చిన హామీలు ఇంతవరకు నెరవేర్చలేదని వాటిని గ్రామాల్లోని ప్రజలకు తెలిసేలా ఎండగడుతూ కేంద్ర ప్రభుత్వం అవలంబిస్తున్న దేశ అభివృద్ధి విధానాలను తెలియజేస్తూ బిజెపి సభ్యత్వ నమోదు కార్యక్రమం చేయడం జరుగుతుందని వారు అన్నారు ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శ తూర్పు మాధవరెడ్డి సోషల్ మీడియా కన్వీనర్ ఎస్ మల్లేష్, మాజీ ఎంపీటీసీ లక్ష్మణ్, గాండ్ల రవీందర్ , పట్లోళ్ల ప్రభాకర్ రెడ్డి , మోహన్ రెడ్డి వెంకటేష్ బీజేవైఎం నాయకులు చంద్రశేఖర్ రెడ్డి బీజేకేఎం నాయకులు రాజశేఖర్ రెడ్డి, మల్లేష్ గౌడ్ గ్రామాల బూత్ అధ్యక్షులు, నాయకులు, కార్యకర్తలు, ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# అమ్మోరు తోట కాలనీలో అన్నదాన కార్యక్రమం

**- అన్నదానం నిర్వహించిన గుండె ప్రసన్న రాఘవేందర్ కుటుంబ సభ్యులు - ఘనంగా గణపతి నవరాత్రి ఉత్సవాలు - భగవంతుని ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలి - ప్రజలందరూ భక్తి భావంతో మెలగాలి - అన్ని దానాల కన్నా అన్నదానం గొప్పది..అన్నం పరబ్రహ్మ స్వరూపం**



యాచారం మేజర్ న్యూస్ (, సెప్టెంబర్12(. ): ప్రజలందరూ దైవ సన్మార్గంలో నడిచినట్లయితే శాంతి ముక్తి మార్గం లభిస్తుందని గుండె ప్రసన్న రాఘవేందర్ అన్నారు. యాచారం మండలం నందివనపర్తి గ్రామం అమ్మోరు తోట కాలనీ ఆధ్వర్యంలో గత 19సంవత్సరాలుగా కాలనీలో గణేష్ నవరాత్రి ఉత్సవాలు చాలా ఘనంగా నిర్వహిస్తుంటారు. నవరాత్రులు ఉత్సవాల భాగంగా ప్రతిష్టించిన గణనాథుడి మండపం వద్ద గుండె ప్రసన్న రాఘవేందర్ కుటుంబ సభ్యుల ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించడం జరిగింది .అనంతరం అన్నదానం చేశారు . అన్నదాన కార్యక్రమం నిర్వహించిన గుండె ప్రసన్న రాఘవేందర్ కుటుంబానికి, పూజా కార్యక్రమానికి హాజరైన మాజీ ఎంపీపీ వెంకటేశ్వర్లు,మూడేడ్ల వెంకటరెడ్డికి శాలుతో కాలనీ వాసులు సత్కరించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అన్ని దానాలలో అన్నదానం గొప్పదని తెలిపారు. అన్నదాన కార్యక్రమం నిర్వహించడం చాలా సంతోషకరంగా ఉందని అదేవిధంగా ప్రజలందరూ భక్తిశ్రద్ధలతో సంతోషంగా పండుగ జరుపుకోవాలని పేర్కొన్నారు. ఈ అన్న ప్రసాదాన్ని గ్రామ ప్రజలతో పాటు చుట్టుపక్క ప్రజలు కూడా పెద్ద ఎత్తున పాల్గొన్నారు.యువత కూడా ఆధ్యాత్మిక కార్యక్రమంలో పాలుపంచుకోవడం సంతోషంగా ఉందన్నారు.కులమతాలకతీతంగా వినాయక చవితి ఉత్సవాలు జరుపుకోవాలని పిలుపునిచ్చారు. ఆధ్యాత్మిక భావంతో మానసిక శక్తి సిద్ధించడంతో పాటు సేవా దృక్పథం అలవడుతుందని, గ్రామాలలో స్నేహ పూర్వక వాతావరణం నెలకొంటుందన్నారు. వినాయక చవితి నవరాత్రులు ప్రతి ఒక్కరూ భక్తి శ్రద్ధలతో జరుపుకుంటూ లోక కళ్యాణార్థం, క్షేమం కోసం పూజలు, అన్నదానాలు నిర్వహించడం ఆనందంగా ఉందన్నారు.ఈ కార్యక్రమంలోనెర్ర శ్రీశైలం,పొలమోని రామకృష్ణ,తెలగమల్ల నరసింహ,పంబాల ఇబ్రహీం,పెరుమళ్ళ యాదయ్య, భూపతి యాదయ్య,రామకృష్ణ, పెరుమల్ల విక్రమ్,శెట్టిమళ్ళ శ్రీకాంత్, తెలగమళ్ల యాదయ్య,ప్రశాంత్,కాలే యాదయ్య, పంబాల అంజయ్య,బిక్షపతి,యాదయ్య, శివాజీ,మరాఠి నర్సింహా,మహేందర్, బండి ఈశ్వర్,అలెగ్జాండర్,గుండె శుభాష్ ,పెరుమళ్ళ రాజు,వంశి,కర్ణకర్, కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.



# రాష్ట్రస్థాయి క్రీడలకు లార్డ్స్ విద్యార్థులు




బాలాపూర్ మేజర్ న్యూస్( సెప్టెంబర్ 12): ఈనెల 14వ తేదీ నుండి 16వ తేదీ వరకు ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా నిర్మల్ పట్టణంలో జరిగే జూనియర్ బేస్బాల్ పోటీలకు జిల్లెలగూడ లార్డ్స్ ఉన్నత పాఠశాల విద్యార్థులు సంపత్ సందీప్ సుశాంత్ సాయి నితీష్ అక్షిత్ జిల్లా జట్లకు ఎంపికయ్యారని లార్డ్స్ పాఠశాల చైర్మన్ సిద్ధాల బీరప్ప అన్నారు.అనంతరం ఆయన మాట్లాడుతూ.... చదువుతోపాటు విద్యార్థులు ఆటలలో కూడా రాణిస్తున్న విధానాన్ని అభినందించారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ బైర్లా శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ.... శారీరక దృఢత్వం ఎంతో అవసరమని మంచి ఆరోగ్యం ఎన్నో రోగాలకు గురికాకుండా ఉంటామని అందుకు లార్డ్స్ పాఠశాల క్రీడలకు ఎంతో ప్రాధాన్యం ఇస్తుందని స్కూలులో చెప్పే పాఠాలతో సమానంగా క్రీడా బోధనలు జరుగుతుందని పేర్కొన్నారు. ఇట్టి కార్యక్రమంలో డైరెక్టర్ సిద్ధాల శ్రీలత, పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎమ్ ఎన్ మరియన్, పి వీ టి లవకుమార్, మానస, విద్యార్థులు పాఠశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# అప్పన్న చెరువు అలుగుకు శాంతి పూజలు



తలకొండపల్లి, మేజర్‌న్యూస్ (సెప్టెంబర్ 12) : మండల పరిదిలోని పడకల్ గ్రామానికి చెందిన ముదిరాజ్ సంఘం నాయకులు గ్రామ ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో గురువారం అప్పన్న చెరువు అలుగుకు శాంతి పూజలు, కట్ట మైసమ్మ దేవతకు కొబ్బరికాయలు కొట్టి పూజలు చేయడం జరిగింది. ఈసందర్బంగా ముదిరాజ్ సంఘం నాయకులు మాట్లాడుతూ ఈ సంవత్సరం వర్షాలు సంవృద్ధిగా కురవడంతో చెరువులు అలుగు పారాయని, చెరువులు నిండడంతో భూగర్భ జలాలు పెరిగి పంటలు బాగపండుతాయన్నారు. ముదిరాజ్‌లు చెరువులల్లో చెపలు వలడంతో వారికి జీవనోపాది లభిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో పడకల్ ముదిరాజ్ సంఘం అధ్యక్షులు రాజమోని శివానంద్ ముదిరాజ్, ప్రధాన కార్యదర్శి నూకం అంజయ్య ముదిరాజ్, కార్యదర్శి సాల రాము ముదిరాజ్, మత్స్య సంఘం అధ్యక్షులు నూకం శేఖర్ ముదిరాజ్, ఉపాధ్యక్షులు రాజమోని రాములు ముదిరాజ్, కార్యవర్గ సభ్యులు నూకం కుమార్ ముదిరాజ్, గౌరవ పెద్దలు రాజమోని పెద్ద రాములు ముదిరాజ్, నూకం క్రిష్ణయ్య ముదిరాజ్, ఉప్పనమోని యాదయ్య ముదిరాజ్ముదిరాజ్, రాజమోని శేఖర్ ముదిరాజ్ తదితరులు పాల్గోన్నారు.

# కౌశిక్ రెడ్డిపై దాడిని ఖండించిన షర్ఫుద్దీన్ హమేద్



జల్ పల్లి, మేజర్ న్యూస్ (సెప్టెంబర్ 12):బీఆర్ఎస్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డిపై కాంగ్రెస్ గూండాలు దాడి చేయడాన్ని జల్ పల్లి మున్సిపాలిటి బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ షర్ఫుద్దీన్ హామీద్ ఖండించారు. పాడి కౌశిక్ రెడ్డి పై దాడి కాంగ్రెస్ నేతల దివాలా కోరుతనానికి నిదర్శనం అన్నారు. ఎర్ర కుంట లోని తన కార్యాలయం లో మీడియా తో మాట్లాడుతూ. కాంగ్రెస్ గుండాలు పక్కా ప్రణాళికతోనే కౌశిక్ రెడ్డిపై దాడి చేశారన్నారు. బీఆర్ఎస్ ఎమ్మెల్యేపై జరిగిన దాడికి ప్రభుత్వమే బాధ్యత వహించాలని డిమాండ్ చేశారు. ఇందిరమ్మ రాజ్యం అంటే ప్రశ్నించే వారిపై దాడులు చేయడమా ?గుండాలతో ఒక ప్రజా ప్రతినిధి పోలీస్ ల సమక్ష్యంలో ఎమ్మెల్యే పై దాడి చేస్తుంటే పోలీసులు ప్రేక్షక పాత్ర పోషించడం ఇదేనా ప్రజా పాలనా అని ప్రశ్నించారు. బిఆర్ఎస్ అధినేత కేసిఆర్ నాయకత్వంలో తెలంగాణ రాష్ట్రంలో శాంతియుతంగా ఉంటున్నా బిఆర్ఎస్ కార్యకర్తలను,కాంగ్రెస్ పార్టీ నాయకులు రెచ్చ గొట్టుతున్నారని, మా సహనాన్ని బలహీనతగా భావించవద్దని మరోసారి కాంగ్రెస్ పార్టీ పై తెలంగాణ ఉద్యమంను తలపించేలా ఉద్యమం చేయాల్సివాస్తుందన్నారు. కౌశిక్ రెడ్డి పై దాడి చేసిన కాంగ్రెస్ గుండాలను వెంటనే అరెస్ట్ చేయాలనీ,ప్రేక్షక పాత్ర పోషించిన పోలీస్ అధికారులను సస్పెండ్ చేయాలనీ డిమాండ్ చేశారు. ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డిపై కాంగ్రెస్ గూండాలు దాడి చేయడాన్ని జల్ పల్లి మున్సిపాలిటి బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ షర్ఫుద్దీన్ హామీద్ ఖండించారు.

## ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డిపై దాడిని ఖండిస్తున్నాం

### • మాజీ ఎమ్మెల్యే ఆనంద్



వికారాబాద్, మేజర్‌న్యూస్ (సెప్టెంబర్ 12): కాంగ్రెస్ గుండాలు కౌశిక్ రెడ్డి ఇంటిపై రాళ్లు, కోడి గుడ్లతో దాడి చేయటాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని వికారాబాద్ మాజీ ఎమ్మెల్యే ఆనంద్ పేర్కొన్నారు. ఎమ్మెల్యే గాంధీని అతడి అనుచరులను కౌశిక్ రెడ్డి ఇంటి మీదకి వదిలి కౌశిక్ రెడ్డిని మాత్రం హౌస్ అరెస్ట్ చెయ్యటం ఏంటని ప్రశ్నించారు. హౌస్ అరెస్ట్‌లో ఉన్న కౌశిక్ రెడ్డి మీదకి కాంగ్రెస్ గుండాలు వెళ్ళటం గేట్లు, గోడ దూకి మరి దాడికి పాల్పడటం విచారకర విషయం అన్నారు. ఈ దాడికి ప్రభుత్వమే బాధ్యత వహించాలని దాడి చేసిన గాంధీని, అతని అనుచరులను వెంటనే అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు.

## తహసీల్దార్ కార్యాలయాన్ని తనిఖీ చేసిన సబ్ కలెక్టర్



రికార్డులను పరిశీలిస్తున్న తాండూర్ సబ్ కలెక్టర్ ఉమాశంకర్ ప్రసాద్

కొడంగల్, మేజర్ న్యూస్ (సెప్టెంబరు 12): కొడంగల్ తహసీల్దార్ కార్యాలయాన్ని తాండూర్ సబ్ కలెక్టర్ ఉమాశంకర్ ప్రసాద్ గురువారం ఆకస్మికంగా తనిఖీ చేసి రికార్డులను పరిశీలించారు. కార్యాలయానికి సంబంధించిన వివరాలను తహసీల్దార్ బీ.విజయ్‌కుమార్‌తో అడిగి తెలుసుకున్నారు. కార్యాలయాన్ని మొత్తం కలియ తిరుగుతూ సిబ్బందితో మాట్లాడారు. భద్రపర్చిన రికార్డులు, రిజిస్ట్రేషన్ గదిని పరిశీలించారు. రికార్డులను జాగ్రత్తగా భద్రపర్చాలని సూచించారు. రిజిస్ట్రేషన్ ధరణి ప్రక్రియ సక్రమంగా జరపాలన్నారు. ధరణి మోడ్యూల్‌లో ఉన్న అన్నీ రకాల దరఖాస్తులను పెండింగ్ లేకుండా పరిష్కరించాలని సూచిం చారు. ధరణి దరఖాస్తుల పరిష్కారం, రిజిస్ట్రేషన్‌లను పరిశీలించారు. విద్యార్థుల కు కావాల్సిన ధృవీకరణ పత్రాలను సత్వరమే అందించాలని తెలిపారు. ఈ సందర్భంగా రెవెన్యూ అధికారులు, సిబ్బంది ఉన్నారు.



తహసీల్దార్ బీ.విజయ్‌కుమార్‌తో మాట్లాడుతున్న సబ్ కలెక్టర్ ఉమాశంకర్ ప్రసాద్

## నిరుపేద కుటుంబాలకు అండగా ఉంటాం

### • కెఎస్ఆర్ ట్రస్ట్ చైర్మన్ శరత్ కుమార్ రెడ్డి



అంత్యక్రియలకు ఆర్థిక సహాయం అందజేస్తున్న దృశ్యం.

చౌడాపూర్, మేజర్ న్యూస్ (సెప్టెంబర్ 12):
చౌడాపూర్ మండల పరిధిలోని మంది పాల్ గ్రామంలో నిరుపేద కుటుంబానికి చెందిన కోస్గి మాసయ్య అనారోగ్యంతో గురువారం రోజు ఉదయం 9 గంటలకు మరణించారు. ఇట్టి విషయాన్ని ట్రస్ట్ సభ్యులు కెఎస్ఆర్ ట్రస్ట్ చైర్మన్ శరత్ కుమార్ రెడ్డికి తెలియపరచడంతో వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలుపుతూ మాసయ్య అంత్యక్రియల ఖర్చుల నిమిత్తం ఆర్థిక సహాయంగా ట్రస్ట్ సభ్యుల ద్వారా రూ. 5 వేలు అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మఠం రాజశేఖర్, పరిగి అశోక్, మొగులయ్య, చెన్నయ్య, వెంకటయ్య, కేశవులు, శివకుమార్, విజయ్ కుమార్, యాదయ్య తదితరులు పాల్గొన్నారు.

## మేడ్చల్ జిల్లా ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడిగా బెలిదె రమేష్ గుప్తా

### • 110 ఓట్ల మెజారిటీతో గెలుపు



మేడ్చల్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (సెప్టెంబర్ 12): మేడ్చల్ – మల్కాజ్ గిరి జిల్లా ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడిగా బెలిదె రమేష్ గుప్తా భారీ మెజార్టీతో గెలుపొందారు. తెలంగాణ రాష్ట్ర ఆర్యవైశ్య మహాసభ ఆధ్వర్యంలో గురువారం మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కార్యాలయం శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవస్థానం జగదీర్ గుట్టలో ఎన్నికలు నిర్వహించారు. ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం మూడు గంటల వరకు ఓటింగ్ ప్రక్రియ కొనసాగింది. రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు, జిల్లా కౌన్సిల్ సభ్యులు ఓటింగ్‌లో పాల్గొని తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. జిల్లా మహాసభలో ఉన్న 239 ఓట్లకు గాను 218 సభ్యులు ఓటింగ్ లో పాల్గొన్నారు. అధ్యక్ష బరిలో బెలిదె రమేష్ గుప్తా, రేబల్లి శ్రీనివాస్ గుప్తాలు పోటీలో నిలిచారు. రేబల్లి శ్రీనివాస గుప్తా పై 110 ఓట్ల భారీ మెజార్టీతో కీసర గ్రామ నివాసి బెలిదె రమేష్ గుప్తా ఘన విజయం సాధించారు. బెలిదె రమేష్ గుప్తా కు 164 ఓట్లు, రేబల్లి శ్రీనివాస్ కు 54 ఓట్లు వచ్చాయి. తన గెలుపుకు కృషి చేసిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా కృతజ్ఞతలు తెలిపారు. జిల్లాలోని ఆర్యవైశ్యుల అభ్యున్నతికి కృషి చేస్తానని బెలిదె రమేష్ గుప్తా అన్నారు.

## 18 నుంచి ఎలిమెంటరీ ఎడ్యుకేషన్ పరీక్షలు

### • మేడ్చల్ జిల్లా డీ.ఈ.ఓ ఐ.విజయ కుమారి



మేడ్చల్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (సెప్టెంబర్ 12): మేడ్చల్ – మల్కాజిగిరి జిల్లా విద్యా విభాగం డిప్లొమా ఇన్ ఎలిమెంటరీ ఎడ్యుకేషన్ (డీఈఐఈడీ) ద్వితీయ సంవత్సరం థీయరీ పరీక్షలనుఈ నెల 18 నుండి 24 వరకు నిర్వహించనున్నట్టు డీఈఓ ఐ.విజయ కుమారి తెలిపారు. ఈ పరీక్షలు ఉదయం 9 నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు కొనసాగుతాయన్నారు. ఘటకేసర్ మండలం లోని ప్రభుత్వ ఉన్నత (బాలికల) పాఠశాలలో పరీక్ష కేంద్రాన్ని ఏర్పాటు చేశామని ఆమె ఈ సందర్భంగా వెల్లడించారు. వివరాలకుపరీక్ష సహాయాధికారి పాపిరెడ్డిని సంప్రదించాలని ఆమె సూచించారు.

## బ్రాహ్మణవాడ కాలనీలో 160 గ్రాముల గంజాయి పట్టివేత

### • అసిస్టెంట్ ఎక్సైజ్ సూపర్డెంట్ ఎస్. శ్రీనివాస్ రెడ్డి



పట్టుబడ్డ గంజాయి అమ్ముతున్న వ్యక్తి వినోద్ కుమార్

పరిగి మేజర్‌న్యూస్ (సెప్టెంబర్ 12): పరిగి పట్టణంలో బ్రాహ్మణవాడ వీధిలో గంజాయి నిల్వలు ఉన్నాయని విశ్వసనీయమైన సమాచారం మేరకు వికారాబాద్ జిల్లా ఎక్సైజ్ టాస్క్ ఫోర్స్ బృందం దాడులు నిర్వహించారు. ఈ దాడులలో వి. వినోద్ కుమార్ (27) ఇంట్లో సోదాలు నిర్వహించగ 160 గ్రాముల ఎండు గంజాయి లభించిందని అసిస్టెంట్ ఎక్సైజ్ సూపర్డెంట్ ఎస్. శ్రీనివాస్ రెడ్డి పేర్కొన్నారు. ఈ మేరకు ఇట్టి వ్యక్తిని అరెస్టు చేసి రిమాండ్ కు తరలించినట్లు తెలిపారు. ఈ దాడులలో ఎస్ఐ బి.ప్రేమ్ కుమార్ రెడ్డి మరియు వారి యొక్క సిబ్బంది విష్ణువర్ధన్ రెడ్డి, హనుమంతు, శివ ప్రసాద్,రవి కిరణ్ పాల్గొన్నారు.

## తాండూరు మార్కెట్ కమిటి చైర్మన్ బాల్ రెడ్డిని పరామర్శించిన ఎమ్మెల్యే

### • ధైర్యం కల్పించిన ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి



బాల్ రెడ్డినీ పరామర్శించిన ఎమ్మెల్యే

తాండూరు మేజర్ న్యూస్ (సెప్టెంబర్ 12): తాండూ రు మార్కెట్ కమిటి చైర్మన్ బాల్ రెడ్డినీ గురువారం నాడు తాండూరు ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి పరామర్శించారు. హైదరబాద్ నగరంలోని హైటెక్ సిటీలో గల యశోద హాస్పిటల్‌లా చికిత్స పొందుతున్న బాల్ రెడ్డి దగ్గరకు ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి ఆరోగ్య పరిస్థితిపై ఆరా తీసి పరామర్శించారు. స్టోన్ ప్రాబ్లం రావడంతో ఆస్పత్రిలో చేరినట్లు తెలిసింది బాల్ రెడ్డికి మెరుగైన చికిత్స అందించాలి అని డాక్టర్స్‌ను ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి కోరారు అక్కడనే ఉన్నా బాల్ రెడ్డి సతీమణి ఇన నీరజ బాల్ రెడ్డికి ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి ధైరం కల్పించారు. చిన్న సమస్య కావడంతో బాల్ రెడ్డి ఆరోగ్యం మెరుగుపడినట్లు వైద్యులు పేర్కొన్నారు.

## బాధిత కుటుంబానికి ఎల్ఓసీని అందించిన ఎమ్మెల్యే బి మనోహర్ రెడ్డి



యాలాల్, మేజర్ న్యూస్ (సెప్టెంబర్ 11): మండలం పరిధిలోని అచ్చుతాపూర్ గ్రామానికి చెందిన డి.ఎల్లమ్మ అనారోగ్యంతో హైదరాబాద్ లోని నిమ్స్ ఆసుపత్రిలో చికిత్స నిమిత్తం రూ.3,00,000 ఎల్ఓసీ మంజూరు చేయించి వారి కుటుంబ సభ్యులకు తాండూరు ఎమ్మెల్యే బుయ్యాని మనోహర్ రెడ్డి చెక్కును అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నర్సి రెడ్డి, మాజీ సర్పంచ్ మధుసూదన్ రెడ్డి,అమర్నాథ్ తదితరులు ఉన్నారు.

## లబ్ధిదారునికి సి.ఎం.ఆర్.ఎఫ్ చెక్కు అందజేత

### • చౌడాపూర్ మండల అధ్యక్షుడు అశోక్ కుమార్



చెక్కును అందజేస్తున్న మండల అధ్యక్షులు అశోక్ కుమార్

చౌడాపూర్, మేజర్ న్యూస్ (సెప్టెంబర్ 12):
పరిగి ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి ఆదేశానుసారం చౌడాపూర్ మండల పరిధిలోని మందిపాల్ గ్రామానికి చెందిన చెక్కల లక్ష్మికి సీఎం రిలీఫ్ పండు కింద మంజూరైన చెక్కును తాను అందుబాటులో లేకపోవడంతో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఎల్పటి అశోక్ కుమార్, కాంగ్రెస్ మండల నాయకుల ఆధ్వర్యంలో బాధితురాలికి చెక్కును అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షులు రాము, మండల ఉపాధ్యక్షులు నరసింహ నాయక్, చందర్, శరత్ కుమార్, వినయ్ తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే గాంధీని నార్సింగి పోలీసుస్టేషన్‌కు తరలించిన పోలీసులు

● అవాంఛనీయ సంఘటనలు జరగకుండా బందోబస్తు చేపట్టిన పోలీసులు


పోలీసుస్టేషన్‌లో ఎమ్మెల్యేలు

గండిపేట్, మేజర్‌న్యూస్ (సెప్టెంబర్ 12) : బీఆర్ ఎస్ ఎమ్మెల్యే పాడి కౌశిక్‌రెడ్డి, ఎమ్మెల్యే అరికెపూడి గాంధీల మధ్య సవాళ్లు, ప్రతి సవాళ్ల మాటల తూటాలుగా పేలుతున్నాయి. ఈ నేపథ్యంలో కౌశిక్‌రెడ్డి ఇంటిపై దాడికి పాల్పడిన ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ, అతని అనుచరులను పోలీసులు అరెస్ట్ చేసి నార్సింగి పోలీసుస్టేషన్‌కు తరలించారు. దీంతో ఆయనను పరామర్శించేందుకు ఎమ్మెల్యేలు దానం నాగేందర్, కాలె యాదయ్య, ప్రకాష్‌గౌడ్, మాజీ ఎంపీ గడ్డం రంజిత్‌రెడ్డిలు వచ్చారు. టీఆర్ఎస్ పార్టీ నుంచి కాంగ్రెస్‌లో చేరిన ఎమ్మెల్యేలు అందరూ అరికెపూడి గాంధీకి మద్దతుగా నిలువడంతో అందరి చూపు ఆ ఎమ్మెల్యేలపైనే ఉంది. అరికెపూడి గాంధీని అరెస్ట్ చేసి నార్సింగి పోలీసుస్టేషన్‌కు తరలించడంతో ఆ చుట్టుపక్కల ప్రాంతాల్లో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసులు భారీ బందోబస్తును ఏర్పాటు చేశారు.



బందోబస్తు చేపట్టిన పోలీసులు

# అభివృద్ధికి కృషి : సబితాఇంద్రారెడ్డి


సీసీ రోడ్డు శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే సబితాఇంద్రారెడ్డి


డిగ్రీ వ్రాత పరీక్షంలో గెలుపొందిన వారికి బహుమతులు అందజేస్తున్న సబితాఇంద్రారెడ్డి

మహేశ్వరం,మేజర్‌న్యూస్ (సెప్టెంబరు 12): మహేశ్వరం నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేస్తామని మాజీ మంత్రి,ఎమ్మెల్యే సబితాఇంద్రారెడ్డి అన్నారు.గురువారం మహేశ్వరం మండల కేంద్రంలో బొడ్రాయి దగ్గర నుండి పోస్ట్ ఆఫీస్ లైన్, ఉరచెర్వు కట్టవరకు నిర్మిస్తున్న రోడ్డు, మాణిక్యమ్మగూడ లో సిసి రోడ్డు పనులకు 2021-2022 50 లక్షలు ఎంఆర్‌ఆర్ నిధుల ద్వారా మంజూరైన సిసి రోడ్డు పనులకు మాజీ మంత్రి,ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా సబితా ఇంద్రారెడ్డి మాట్లాతూ..గత 5 సంవత్సరాలలో పల్లె ప్రగతి అనే కార్యక్రమం ద్వారా గ్రామాల రూపురేఖలు మార్చరని, గ్రామాలలో త్రాగునీరు ఇబ్బంది లేకుండా మిషన్ భగీరథ,గ్రామాలు పరిశుభ్రంగా ఉండడానికి డంపింగ యార్డ్, వైకుంఠ దామాలు,నర్సరీలు,లాంటి కార్యక్రమాలు చేసి గ్రామాల్లో పాలన ఎలా ఉండాలో అభివృద్ధి అంటే ఇలాఉండలని ఆచరణలో చేసి చూపించిన ఘనత కేసీఆర్ మాత్రమే అని అన్నారు.అనంతరం మహేశ్వరం డిగ్రీ కళశాలలో వ్రాత పరీక్షంలో గెలుపొందిన వారికి బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో కర్రోళ్ల చంద్రయ్య ముదిరాజ్,హన్మగళ్ల చంద్రయ్య, సుదర్శన్ యాదవ్ మునగాపాటి స్వప్ననవీన్, ఎంఎ సమీర్,పాండు, బాలయ్య ప్రభాకర్, అదిల్, తదితరులు పాల్గొన్నారు.

# ఎస్సి నిరుద్యోగ మహిళలకు ఉచిత టైలరింగ్ శిక్షణ

● వికారాబాద్ కలెక్టర్ ప్రతీక్ జైన్



వికారాబాద్ జిల్లా ప్రతినిధి,మేజర్‌న్యూస్(సెప్టెంబర్ 12): ఎస్సీ మహిళా నిరుద్యోగులు ఉచిత టైలరింగ్ శిక్షణకు దరఖాస్తు చేసుకోవాల్సిందిగా జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ తెలిపారు. ఎస్సి కార్పొరేషన్ ద్వారా నిరుద్యోగులైన షెడ్యూల్డు కులాల మహిళలకు కుట్టు మిషన్లతో ఉచిత టైలరింగ్ శిక్షణ ఇవ్వడం జరుగుతుందన్నారు. తదనంతరం ఉచిత కుట్టు మిషన్ పంపిణీ ద్వారా స్వయం ఉపాధి కల్పనకు మంచి అవకాశం ఉంటుందని అన్నారు. టైలరింగ్ శిక్షణకు కనీస విద్యార్హత 5వ తరగతి చదివి, 18 సంవత్సరాలు నుండి 35 సంవత్సరాలు వయస్సు గల వికారాబాద్ జిల్లాలో నివసించే నిరుద్యోగ షెడ్యూల్డు కులాల మహిళలకు ఉచిత స్వయం ఉపాధికై 66 రోజుల ఉచిత టైలరింగ్ శిక్షణ వికారాబాద్, తాండూర్, పరిగి, కొడంగల్ ప్రాంతాలలో ఇవ్వడం జరుగుతుందని ఆయన తెలిపారు. శిక్షణ కాలం పూర్తి అయిన తర్వాత ఉచిత కుట్టు మిషన్, సర్టిఫికెట్ ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. అర్హత, ఆసక్తి గల అభ్యర్థులు జిరాక్స్ పత్రాలైన ఆధార్ కార్డ్, కులం, ఆదాయం, విద్యార్హతలు, పాస్ ఫోటో సైజు (2) ఫోటోలతో ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్, ఎస్సి కార్పో రేషన్, రూమ్ నెం.12, రెండవ అంతస్తు కలెక్టరేట్ కార్యాలయం, వికారాబాద్‌లో ఈ నెల 20వ తేదీలోగా సమర్పించాలని తెలిపారు. ఈ సదవకాశాన్ని ఎస్సి నిరుద్యోగ మహిళలు వినియోగించుకోవాలని కోరారు. ఏదైనా సమాచార నిమిత్తం ఫోన్ నెం. 08416-255866/9849582036 /9398193671 ద్వారా సంప్రదించాల్సిందిగా ఆయన తెలిపారు.


## డెంగ్యూ వ్యాది రక్షణకు హెల్త్ క్యాంప్ ఏర్పాటు

జల్ పల్లి, మేజర్ న్యూస్ (సెప్టెంబర్12):
డెంగ్యూ వ్యాధి బాధాకరమైన, బలహీనపరిచే దోమల ద్వారా సంక్రమించే వ్యాధి. రెండవసారి డెంగ్యూ వైరస్ సోకిన వ్యక్తులు తీవ్రమైన వ్యాధిని అభివృద్ధి చేసే ప్రమాదం చాలా ఎక్కువ. డెంగ్యూ జ్వరం యొక్క లక్షణాలు అధిక జ్వరం, దద్దుర్లు,తలనొప్పి, కండరాలు, కీళ్ల నొప్పులు, రక్తస్రావం జరిగి ప్రాణానికి దారితీస్తాయి. ఇలాంటి లక్షణాలే గత రెండు రోజుల క్రితం జల్ పల్లి మున్సిపాలిటీ వాది ఈ ముస్తఫాలో చోటుచేసుకుని, ఇద్దరు చిన్నారుల ప్రాణాలు కోల్పోయిన సంఘటన జరిగింది. డెంగ్యూ వ్యాధిని దృష్టిలో ఉంచుకొని, ఇలాంటి సంఘటనలు చోటు చేసుకోకుండా ఉండడానికి జల్ పల్లి మున్సిపల్ కమిషనర్ వాణిరెడ్డి గురువారం వాది ఈ ముస్తఫా ఏరియాలో హెల్త్ క్యాంప్ ఏర్పాటు



చేశారు. ఫీవర్ అనారోగ్యం తో బాధపడుతున్న ప్రజలు మున్సిపల్ అధికారులు ఏర్పాటుచేసిన హెల్త్ క్యాంప్‌ను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో వార్డు కౌన్సిలర్ షేక్ ఫమీద అఫ్జల్, అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, మెడికల్ సిబ్బంది,మున్సిపల్ సిబ్బంది ఉన్నారు.

## వ్యవసాయ బావిలో పడి బాలుడు మృతి


మృతి చెందిన బాలుడు ఫైల్ ఫోటో

కుల్కచర్ల రూరల్,మేజర్ న్యూస్ (సెప్టెంబర్ 12)ఃవ్యవసాయ బావిలో పడి బాలుడు మృతి చెందిన ఘటన కుల్కచర్ల మండల పోలీస్ స్టేషన్ లో చోటుచేసుకుంది. ఎస్ఐ అన్వేష్ రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం... మహబూబ్ నగర్ జిల్లా హన్వాడ మండలం నాయినోనిపల్లి గ్రామానికి చెందిన చెంచు బాబు, సావిత్రిల కుమారుడు వీరభద్ర (3) తల్లి సావిత్రి అమ్మ ఊరు అయినా కుల్కచర్ల మండల పరిధిలోనీ సాల్వీడ్ గ్రామంలో వ్యవసాయ పొలంలో జొన్న చేనులో కూలి పని చేస్తున్న క్రమంలో పక్కనే ఉన్న మన్నె వెంకటయ్య పొలంలో వ్యవసాయ పనుల నిమిత్తం ఏర్పాటు చేసుకున్న బావిలో బాలుడు ప్రమాదవశాత్తు పడి మృతి చెందాడు. బాలుడి తల్లి సావిత్రి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

# కలెక్టరేట్ ఎదుట సి.పి.ఐ ధర్నా

● వరద ముంపును జాతీయ విపత్తుగా ప్రకటించాలి

● రూ.10 వేల కోట్లను కేంద్ర ప్రభుత్వం తక్షణమే ప్రకటించాలి

● సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి ఎన్ బాల మల్లేష్

మేడ్చల్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (సెప్టెంబర్ 12)ః తెలంగాణ రాష్ట్రంలో వరద ముంపు బాధితుల సమస్యలను కేంద్ర ప్రభుత్వం జాతీయ విపత్తుగా ప్రకటించాలి. పదివేల కోట్లను తక్షణమే ప్రకటించాలని సి.పి.ఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి ఎన్.బాల మల్లేష్ కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం, అంతాయిపల్లి లోని మేడ్చల్ - మల్కాజ్గిరి కలెక్టరేట్ కార్యాలయం ముందు సి.పి.ఐ ఆధ్వర్యంలో జరిగిన ధర్నాలో ఎన్.బాల మల్లేష్ ప్రసంగిస్తూ... జాతీయ విపత్తుగా ప్రకటించి పదివేల కోట్లను తక్షణమే విడుదల డిమాండ్ చేస్తూ ఎన్.బాల మల్లేష్ కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. తెలంగాణ రాష్ట్రంలో విస్తారంగా వర్షాలు కురియడం వల్ల అపారమైన పంటనష్టం,పశు సంపద, ప్రాణ నష్టం జరిగి తీరని కష్టాల కడగండ్లను గురైనరని ఆందోళన వ్యక్తం చేశారు. తెలంగాణ రాష్ట్రంలో వర్షాలు పడి విపరీతమైన నష్టం జరిగిన కారణంగా రైతులు పంట నష్టం పశుసంపద కోల్పోయారని ఆందోళన వ్యక్తం చేశారు. పేదల మధ్యతరగతి ఇండ్లు, కూలిపోయాయని, అన్నారు వరదల వల్ల నష్టపోయిన ప్రజలు రైతాంగం ఆదుకోవడానికి కేంద్ర ప్రభుత్వం జాతీయ విపత్తుగా ప్రకటించి, పదివేల కోట్లు ఇవ్వాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

**వరద వల్ల ఇల్లు కూలిపోయిన వారికి డబుల్ బెడ్రూం లు ఇవ్వాలి:**

మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా సి.పి.ఐ ప్రధాన డి.జి.సాయిలు గౌడ్ ప్రసంగిస్తూ... వరద వల్ల ఇండ్లు కూలిపోయిన వారికి డబుల్ బెడ్ రూములు అందేలా చూడాలని అన్నారు. ఈ ధర్నా కార్యక్రమంలో సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి దామోదర్ రెడ్డి , ఉమామహేష్ సి.పి.ఐ జిల్లా కార్యవర్గ సభ్యులు సి.హెచ్ దశరథ్,టి.శంకర్,శంకర్రావు,హరినాథ్ ధర్మేంద్ర, మల్కాజ్గిరి మండల సి.పి.ఐ. కార్యదర్శి యాదయ్య గౌడ్, మండల.సి.పి.ఐ కార్యదర్శి డీ.జీ.నరేందర్ ప్రసాద్, అల్వాల్ మండల కార్యదర్శి కే.సహదేవ్, మూడుచింతలపల్లి మండల సి.పి.ఐ కార్యదర్శి టి. రాములు గౌడ్, రైతు సంఘం జిల్లా అధ్యక్షులు పి.నరసింహ ఏ.ఐ.వై.ఎఫ్ జిల్లా అధ్యక్షులు సల్మాన్ బేగ్, వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర నాయకులు కాసోజు మహాలక్ష్మి, ఐ.ఏ.ఎల్ నాయకులు నాగజ్యోతి, రజక అభివృద్ధి దారుల సంఘం రాష్ట్ర కార్యదర్శి బొడ్డు పల్లి కృష్ణ,రైతు సంఘం జిల్లా నాయకులు జంగయ్య, సి.పి.ఐ నాయకులు వి.బి.బాలరాజు, లింగం, గిరిజన సమాఖ్య జిల్లా అధ్యక్షులు స్వరూప, సి.పి.ఐ నాయకులు నరేంద్ర చారి, లింగం ప్రజానాట్యమండలి కళాకారులు ప్రవీణ్ బృందం,కార్యకర్తలు పాల్గొన్నారు.




సూర్య
విలేకరులు కావలెను
కావలసిన సెంటర్లు
ఇబ్రహీంపట్నం, చాదరిగూడ,
ఆదిభట్ల, మంచాల,
ఆసక్తి గల అభ్యర్థులు సంప్రదించవలసిన నెంబర్
9000116345
సూర్య కార్యాలయం
Surya Soudha, Plot No.185, Siddi Vinayaka Nagar,
Opp: Hi-Tech City, Near YSR Statue, 100 Ft. Road,
Madhapur, Hyderabad - 500 072

## కొత్తగూడలో అన్నప్రసాద కార్యక్రమం



కందుకూరు, మేజర్‌న్యూస్ ( సెప్టెంబర్ 12): గణేష్ నవరాత్రుల పురస్కరించుకుని అన్నప్రసాద కార్యక్రమం నిర్వహించారు. కందుకూరు మండలం కొత్తగూడలో ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వినాయక మండపం వద్ద కాంగ్రెస్ నాయకుడు గ్రామానికి చెందిన సౌడపు శేఖర్ గౌడ్ అన్న ప్రసాద వితరణ చేసారు. కార్యక్రమంలో గ్రామ నాయకులు, పెద్దలు పెద్ద ఎత్తున ప్రసాదం స్వీకరించారు.

## జెడ్ ఎఫ్ లైఫ్ టెక్ గ్లోబల్ కెపాబిలిటీ సెంటర్ ప్రారంభం




హైదరాబాద్ మేజర్ న్యూస్ : జెడ్ ఎఫ్ లైఫ్ టెక్, మెరుగుపరచబడిన ప్రముఖ నిష్క్రియ భద్రతా సాంకేతికత ప్రొవైడర్ వాహన ప్రయాణీకుల రక్షణ, దాని అత్యాధునిక గ్లోబల్ కెపాబిలిటీ సెంటర్‌ను తెలంగాణ ఐ టి ,పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబు ప్రారంబించారు . హైదరాబాద్, భారతదేశం. గ్లోబల్ కెపాబిలిటీ సెంటర్ ప్రారంభోత్సవం జెడ్ ఎఫ్ లైఫ్ టెక్ యొక్క జెడ్ ఎఫ్ నుండి కార్వే-అవుట్‌లో భాగం సెప్టెంబరు నెలాఖరులోగా పూర్తయ్యే అవకాశం ఉన్న గ్రూప్‌లో గణనీయమైన ముందడుగు వేస్తుందిస్థానిక మరియు ప్రపంచ ఆవిష్కరణలకు సంస్థ యొక్క నిబద్ధత.జెడ్ ఎఫ్ లైఫ్ టెక్ ఎగ్జిక్యూటివ్ వైస్ ప్రెసిడెంట్ రుడాల్ఫ్ స్టార్క్ మాట్లాడుతూ, "ప్రారంభోత్సవం మా ప్రపంచాన్ని బలోపేతం చేస్తుందిఅభివృద్ధి పాదముద్ర. మన వృద్ధికి కస్టమర్ సామీప్యత చాలా ముఖ్యమైనది మరియు భారతదేశం పెరుగుతున్న మార్కెట్. అదే సమయంలో, మేము భారతదేశం వెలుపల ప్రపంచ ఇంజనీరింగ్ అవసరాలను చాలా త్వరగా మరియు పోటీగా అందించగలము.జెడ్ ఎఫ్ లైఫ్ టెక్ ఇండియా ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ రవికుమార్ తిరుముకులు మాట్లాడుతూ, "ఈ అత్యాధునిక సదుపాయం మాది.సామర్థ్యాలు, ఆవిష్కరణలు మరియు ప్రపంచ నిశ్చితార్థానికి నిబద్ధత. సాంకేతికత అభివృద్ధిపై దృష్టి సారిస్తుంది నిష్క్రియ భద్రత, మేము మా సాంకేతిక నైపుణ్యాన్ని పెంపొందించుకోవడమే కాకుండా సహకార సంస్కృతిని పెంపొందించుకుంటున్నాము మరియు సరిహద్దులు దాటి జ్ఞానాన్ని పంచుకోవడం. ఈ కేంద్రం ఇన్నోవేషన్, డ్రైవింగ్ పురోగతికి దారి చూపుతుంది భద్రతా ప్రమాణాలు మరియు ప్రపంచవ్యాప్తంగా ఉన్న మా వినియోగదారులకు గణనీయమైన విలువను అందించడం. మేము పుష్కోనసాగుతుందిసాధ్యమయ్యే వాటి సరిహద్దులు, సురక్షితమైన, మరిన్నింటిని రూపొందించడంలో మా బృందం చూపే ప్రభావాన్ని చూడటానికి నేను సంతోషిస్తున్నాను అందరికీ స్థిరమైన భవిష్యత్తు."జెడ్ ఎఫ్ గ్రూప్ ఇండియా ప్రెసిడెంట్ ఆకాష్ పాసే ఈ వ్యూహాత్మక చర్య గురించి తన ఉత్సాహాన్ని వ్యక్తం చేశారు, "ఈ ప్రారంభోత్సవం భారతదేశం పట్ల జెడ్ ఎఫ్ యొక్క శాశ్వత నిబద్ధతను ప్రతిబింబిస్తుంది. ఈ అత్యాధునిక కేంద్రం కీలక పాత్ర పోషిస్తుంది భారతదేశంలో మా పాదముద్రను విస్తరించడంలో పాత్ర, కీలకమైన ప్రాంతాలలో నిష్క్రియ భద్రతలో పురోగతి. 200ంతో ఉద్యోగులు మరియు వ్యూహాత్మక పెట్టుబడులు, ఈ విస్తరణ భద్రతా సాంకేతికత మరియు మా పనిని మరింత మెరుగుపరుస్తుంది భారతదేశంలో మరియు ప్రపంచవ్యాప్తంగా భద్రతా ప్రమాణాలను మెరుగుపరచడానికి ప్రముఖ పరిశ్రమల ఆటగాళ్లతో సహకరించడానికి మాకు వీలు కల్పిస్తుంది. పెరుగుతున్న ఇంజనీరింగ్ విభాగం స్థానిక ప్రతిభను పెంపొందించడానికి మరియు ప్రపంచ అవసరాలను తీర్చడానికి మా నిబద్ధతను ప్రతిబింబిస్తుంది, జెడ్ ఎఫ్ లైఫ్ టెక్ ని విభిన్న రంగాలలోని కస్టమర్‌ల కోసం భవిష్యత్తులో సిద్ధంగా ఉన్న భద్రతా పరిష్కారాల కోసం ఒక ముఖ్యమైన కేంద్రంగా మార్చడం.అత్యుత్తమ నాణ్యతతో నడిచే గ్లోబల్ యొక్క విభిన్న కస్టమర్ బేస్‌తో బలమైన సంబంధాల ఆధారంగా మరియు రీసెర్చ్ %డ% డెవలప్‌మెంట్ సహకారాలు అలాగే బలమైన గ్లోబల్ ఇన్నోవేషన్ ప్లాట్‌ఫారమ్, జెడ్ ఎఫ్ లైఫ్ టెక్ ప్రఖ్యాత వాహన తయారీదారులకు సరఫరాదారుగా మంచి స్థానంలో ఉంది.

## కార్నియా మార్పిడులలో ప్రపంచానికి దారి చూపిన ఎల్ వి ప్రసాద్ నేత్ర వైద్య విజ్ఞాన సంస్థ

హైదరాబాద్, మేజర్ న్యూస్ : ప్రపంచంలో ఏ సంస్థ కూడా ఎన్నడూ సాధించని విధంగా అత్యధిక కార్నియా మార్పిడులు చేసిన విశిష్టతను ఎల్ వి ప్రసాద్ లోని శాంతిలాల్ సంఘ్వీ కార్నియా ఇన్స్టిట్యూట్ సాధించింది. 1987లో స్థాపించినప్పటి నుంచి ఎల్ వి ప్రసాద్ నేత్ర వైద్య విజ్ఞాన సంస్థ 50,000కు పైగా కార్నియా మార్పిడులు చేసింది.

## జాబు మేళాకు భారీ స్పందన...

★సబితా ఇంద్రారెడ్డి ప్రోత్సాలంతో మహిళలకు ఉద్యోగ అవకాశాలు



బాలాపూర్ మేజర్ న్యూస్( సెప్టెంబర్ 12): జిల్లెలగూడ శ్రీరస్తు కన్వర్షన్ హాల్లో జాబ్ మేళాకు భారీ స్పందన మహిళల నుండి ఏర్పడిందని సబితా రెడ్డి అన్నారు. మహేశ్వరం నియోజకవర్గం లోని మీర్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ జిల్లెల్లగూడ శ్రీరస్తు కన్వర్షన్ మహిళలకు జాబు మేళ నిర్వహించ బడుతుందని భారీగా తరలివచ్చిన మహిళలు సబితా ఇంద్రారెడ్డి ఫ్యాక్స్ కాన్ కంపెనీ వారితో మాట్లాడి ఏజ్ క్రైటీరియాని సడలించాలని కోరడంతో తక్షణమే ఒప్పుకోవడం జరిగిందని తెలిపారు. ఏజ్ క్రైటేరియాను చదివించారని 30 సంవత్సరాల లోపు ఉన్నవారు కూడా దరఖాస్తు చేసుకోవచ్చని ఆమె తెలిపారు. కావున ఎవరైనా అర్హులైన మహిళలు ఉంటే సాయంత్రం నాలుగు గంటల వరకు శ్రీరస్తు కన్వర్షన్ హాల్లో తమ యొక్క దరఖాస్తులను నమోదు చేసుకోవాల్సిందిగా విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో మీర్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ బి ఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు అర్కల కామేష్ రెడ్డి, మహేశ్వరం నియోజకవర్గ ఉపాధ్యక్షురాలు విజయలక్ష్మి మీర్పేట్ మహిళా అధ్యక్షురాలు సునీత, నాయకులు లక్ష్మణ్ ముదిరాజ్,మహేందర్, తదితరులుపాల్గొన్నారు.

## అందెల శ్రీరాములు యాదవ్ కు గణేష్ ఉత్సవ కమిటీ ఆహ్వానం



బాలాపూర్ మేజర్ న్యూస్( సెప్టెంబర్ 12):బాలాపూర్ గణనాథుడి ఉత్సవ కమిటీ మహేశ్వరం నియోజకవర్గం భారతీయ జనతా పార్టీ ఇన్చార్జి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అందేల శ్రీరాములు యాదవ్ కి ఆహ్వానం, గురువారం సాయంత్రం మల్కాజిగిరి పార్లమెంట్ సభ్యులు ఈటెల రాజేందర్ ను తీసుకొని భారతీయ జనతా పార్టీ ప్రజా ప్రతినిధులతో ప్రసిద్ధిగాంచిన బాలాపూర్ గణపయ్యను దర్శించుకుంటామని ఉత్సవ కమిటీ చైర్మన్ కళ్లెం నిరంజన్ రెడ్డి అందెల తెలిపారు. ఎంతో ప్రత్యేకమైన బాలాపూర్ భారీ గణనాథుడి లడ్డు మహా ప్రసాదం ప్రపంచ ప్రసిద్ధిగాంచి దశాబ్దాలుగా వాటి విశిష్టత తగ్గకుండా ఉత్సవ కమిటీ కాపాడుకోవడం చాలా గొప్ప విషయం అన్నారు. ఈ కార్యక్రమంలో నవారు శ్రీనివాసరెడ్డి, పోరెడ్డి శ్రీనివాసరెడ్డి, గడ్డం వెంకటేష్, పంతం సంపత్, సంరెడ్డి శ్రీనివాసరెడ్డి, జూరాల ప్రభాకర్ రావు, రావుల మల్లేష్, దొడ్డి శ్రీశైలం పాల్గొన్నారు.

## 12వ,24వ డివిజన్లో అభివృద్ధి కార్యక్రమాలు



బాలాపూర్ మేజర్ న్యూస్( సెప్టెంబర్ 12): బడంగ్పేట్ కార్పొరేషన్ లోని పలు డివిషన్లో అభివృద్ధి కార్యక్రమాలను మేయర్ పారిజాత రెడ్డి ప్రారంభించారు.మహేశ్వరం నియోజకవర్గంలోని బడంగ్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో 12వ డివిజన్ రంగనాయకుల కాలనీలో సీసీ రోడ్డు నిర్మాణ పనులను, 24వ డివిజన్లో ఎస్ ఆర్ హిల్స్ కాలనీలో డ్రైనేజీ నిర్మాణ పనులను గురువారం కార్పొరేషన్ మేయర్ చిగిరింత పారిజాత రెడ్డి ప్రారంభించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ... అభివృద్ధి పనులు త్వరగతిగా పూర్తి చేసి ప్రజలకు అందుబాటులో ఉండేటట్లు చూడాలని సూచించారు.ఈ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ యాతం పవన్ కుమార్, ఏనుగు రామ్ రెడ్డి, నాయకులు బోయపల్లి రాఘవేందర్ రెడ్డి, రంజిత్ రెడ్డి, సతీష్, భాస్కర్, సతీష్ గౌడు, మహిళలు కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

## టీపీసీసీ నూతన అధ్యక్షుడిని సన్మానించిన రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షులు పెద్దపులి కిషన్



గండిపేట్, మేజర్‌న్యూస్ (సెప్టెంబర్ 12) : రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీని తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ బలోపేతం చేయడం ఖాయమని రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు పెద్దపులి కిషన్ అన్నారు. గురువారం పెద్దపులి కిషన్ టీపీసీసీ అధ్యక్షులు మహేష్‌కుమార్ గౌడ్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా మహేష్ కుమార్‌గౌడ్‌ను ఆయన శాలువాతో సత్కరించి పుష్పగుచ్ఛం అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీతోనే రాష్ట్రం, దేశం అభివృద్ధిలో ముందుకు సాగుతుందన్నారు. కాంగ్రెస్ పార్టీలో కష్టపడి పని చేసే వారికి తప్పక గుర్తింపు ఉంటుందని వివరించారు. మహేష్‌కుమార్ గౌడ్ నేతృత్వంలో పార్టీ మరింత ఉత్సాహంగా పని చేయబోతుందని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ మన్నె గండయ్య, ముదిరాజ్ కార్పోరేషన్ చైర్మెన్ జ్ఞానేశ్వర్ ముదిరాజ్, టీపీసీసీ ప్రధాన కార్యదర్శి ముంగి జైపాల్‌రెడ్డి, మండల అధ్యక్షులు అశోక్‌యాదవ్, ఇతర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## బీజేఎంసీలో శ్రీ జ్ఞాన స్వరూప భజన మండలి ఆధ్వర్యంలో భక్తి గీతాల ఆలపన



గండిపేట్, మేజర్‌న్యూస్ (సెప్టెంబర్ 12) : బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పోరేషన్ పరిధిలోని బండ్లగూడ ప్రాంతంలో త్రిశూల్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నెలకొల్పిన గణనాధుని మండపంలో బుధవారం కమిటీ సభ్యులు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. అన్నదాన కార్యక్రమంలో భాగంగా శ్రీ జ్ఞాన స్వరూప భజన మండలి బృందం భక్తి గీతాలను ఆలపించారు. వారి గాత్రంతో భక్తులను మంత్రముగ్దులను చేశారు.

## వేదింపులు తట్టుకులేక యువకుడు ఆత్మహత్య



కందుకూరు, మేజర్‌న్యూస్ ( సెప్టెంబర్ 12): అత్యంత చనువుగా మారిన స్నేహం మనస్పర్ధలతో యువకుడి ఆత్మహత్యకు దారితీసింది. మృతుడి సోదరుని ఫిర్యాదు మేరకు సీఐ కె.సీతారాం తెలిపిన వివరాల ప్రకారం కందుకూరు మండలం మురళినగర్ గ్రామానికి చెందిన ముడావత్ పురందాస్ (32) అవివాహితుడు. అదే గ్రామానికి చెందిన వివాహం అయిన ముడావత్ కవితతో పరిచయం, కాస్తా చనువు పెరిగి ఒకరికొరకు ఇష్ట పడ్డారు. అయితే కొన్ని కారణాలతో ఇద్దరి మధ్య మనస్పర్ధలు రావడంతో గొడవలు జరిగాయి. ఈ క్రమంలో 7 వ తేది శనివారం వినాయక చవితి రోజున మృతుడు అన్న శంకర్‌కు కవిత ఫోన్ చేసి మీ తమ్ముడు నా గురించి గ్రామంలో తప్పుగా చెపుతూ బదునాం చేస్తున్నాడని, నీవు నీ తమ్ముని తీసుకుని రాకుంటే మీ ఇంటి ముందు నా పిల్లలతో పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకుంటామని బెదిరించింది. ఇట్టి విషయంపై శంకర్ తన తమ్ముడి ఫోన్ చేసి అడగగా అలాంటిది ఏమి లేదని తెలిపాడు. గ్రామంలో వినాయకుని దగ్గర కూర్చుని కొంత సేపటికి అందాజ రాత్రి 9:30 గంటల సమయంలో పురందాస్ అన్న శంకర్‌కు వాట్సప్‌లో అన్న నేను పురుగుల మందుతాగి చనిపోతున్న నా చావుకు కవిత, కాట్రావత్ కిరణ్, గురుసింగ్‌లు కారణం అని మేసేజ్ పంపించాడు. హుటాహుటి శంకర్ పొలం వద్దకు వెళ్ళి చూడగా అప్పటికే పురుగుల మందు తాగినట్లు గుర్తించడంతో వెంటనే చికిత్స కోసం ఓవైసి ఆసుపత్రికి తరలించారు. ఆరోగ్యం విషమించడంతో మెరుగైనా చికిత్సకోసం తరలించామని మృతుడు అన్న శంకర్ తెలిపినట్లు సీఐ పేర్కొన్నారు. అయితే బుధవారం రాత్రి 8:30 గంటలకు చికిత్స పొందుతూ మరణించినట్లు తెలిపారు. ఇట్టి విషయమై కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు పేర్కొన్నారు.